RNI NO. TELTEL/2021/81092

Published from Jagtial

Email: prajamantalu@gmail.com




# ప్రజా మంటలు


తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 183 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

గురువారం 3, నవంబర్ 2022





పార్టీని ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందే 4లో





నీట మునిగిన చెన్నై నగరం 5లో



Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,


## నేడే మునుగోడు

# ఉప ఎన్నిక..

ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు అధికారులు
- ప్రత్యేక బస్సుల్లో సిబ్బంది, సామాగ్రి తరలింపు
- భారీగా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీస్ బలగాలు




నల్గొండ,నవంబర్2(ప్రజామంటలు): నేటి మునుగోడు ఉప ఎన్నికకు అంతా సిద్ధం అయ్యింది. అధికారులు ఏర్పట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన మిగతా... 2లో

## మునుగోడు ఉప ఎన్నికకు భారీ బందోబస్తు

- 35 సున్నిత ప్రాంతాలను గుర్తింపు
- రాచకొండ సీపీ మహేశ్ భగవత్

హైదరాబాద్,నవంబర్2(ప్రజామంటలు): మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు కల్పించినట్లు రాచకొండ సీపీ మహేశ్ భగవత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మునుగోడులో 35 సున్నిత ప్రాంతాలను గుర్తించినట్లు మిగతా... 2లో



## ఎరువుల సబ్సిడీకి 51వేల కోట్లు



- ఇథనాల్ ధర పెంపు
- వచ్చే ఏడాది 12 శాతం ఇథనాల్‌తో పెట్రోల్
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు

న్యూఢిల్లీ, నవంబరు 2(ప్రజామంటలు): ప్రస్తుత రబీ సీజన్‌లో ఎరువులపై సబ్సిడీ కోసం 51 వేల 875 కోట్ల మంజూరుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయా ర్థానికి కేంద్రం ఈ సబ్సిడీని అందించనుంది. ఈ మేరకు ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం న్యూఢిల్లీలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఎరువుల్లో వాడే నత్రజని మీద కేజీకి రూ.98.02, ఫాస్ఫర్‌సపై రూ.66.93, పొటాషపై రూ.23.65, సల్ఫర్‌పై రూ.6.12 చొప్పున సబ్సిడీ ఇస్తారు. తద్వారా రబీ సీజన్‌లో రైతన్నలకు అందుబాటు ధరల్లో ఎరువులు లభిస్తాయని కేంద్రం పేర్కొంది. ఖరీఫ్ సీజన్‌లో కూడా ఎరువులపై సబ్సిడీ కోసం కేంద్రం రూ.60,939 కోట్లను మంజూరుచేసింది. అలాగే ఇథనాల్ ధరను పెంచాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. వచ్చే ఏడాది పెట్రోల్‌లో 12శాతం ఇథనాల్‌ను కలిపి విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్న మిగతా... 2లో

## 1000 మంది రష్యా సైనికులు హతం

- ఉక్రెయిన్ రక్షణ వర్గాలు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 2(ప్రజామంటలు): రష్యా సేనలపై ఉక్రెయిన్ ప్రతిదాడికి దిగింది. సన్నద్ధంగా లేని సైనికులను లక్ష్యంగా చేసుకుని దాడి చేసి భారీ షాకిచ్చింది. ఈ దాడిలో గత 24 గంటల్లోనే 1000 మంది రష్యా సైనికులు హతమైనట్టు ఉక్రెయిన్ రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 71 వేల మంది రష్యా సైనికులు మరణించారని పేర్కొంది. గత కొద్దిరోజులుగా కీవ్‌పై రష్యా వరుస దాడులకు దిగుతోంది. ముఖ్యంగా విద్యుత్ కేంద్రాలు, తాగునీటి వ్యవస్థలను నిర్వీర్యం చేసే దిశగా మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఉక్రెయిన్‌పై సైనిక చర్య కోసం రష్యా ఇటీవల సైనిక సమీకరణ కూడా చేపట్టింది. దీనికోసం



వేలాది మంది రిజర్విస్టులను పిలిపించింది. రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు వెల్లడించిన దాని ప్రకారం 41 వేల మంది రిజర్విస్టులను యుద్ధంలోకి దింపారు. అయితే వారివద్ద సరిపడా ఆయుధాలు లేవని బ్రిటిష్ రక్షణ నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ సేనలు అదను చూసి దెబ్బకొట్టాయి. దాదాపు 1000 మంది రష్యా సైనికులను మట్టుబెట్టాయి.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్యంపై మిగతా... 2లో

## తన హత్యకు కుట్ర జరుగుతోంది

- హుజూరాబాద్ ఓటమి తరవాత నాపై కెసిఆర్ పగబట్టారు
- ఒక్క రక్తపు బొట్టు కారినా దానికి సీఎం కేసీఆరే బాధ్యత
- రాజకీయాలను ఖరీదైనవిగా మార్చిన టిఆర్ఎస్ అధినేత
- బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్2(ప్రజామంటలు): తన హత్యకు కుట్ర జరుగుతోందని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలుచేశారు. పక్కా స్కెచ్ ప్రకారమే మునుగోడులో తనపై దాడి జరిగిందని ఆరోపించారు. తన నుంచి ఒక్క రక్తపు బొట్టు కారినా దానికి సీఎం కేసీఆరే బాధ్యత వహించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే బీజేపీ నేతలపై దాడులు జరుగుతున్నాయన్నారు. హుజూరాబాద్‌లో అవసరం లేకున్నా.. అనేక మందికి గన్ లైసెన్సులు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆడిస్తే ఆడే.. చెంచాలకు బీజేపీ భయపడదన్నారు. హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ ఓటమితో తనపై కేసీఆర్ పగ పట్టారన్నారు. మునుగోడులో కేసీఆర్ డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారన్నారు. కేంద్రమంత్రికే రక్షణ మిగతా... 2లో



## ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- బోనాలు, పోతరాజుల మధ్య జోడో జోష్
- మియాపూర్‌లో జనసంద్రమైన రహదారులు
- ప్రభుత్వరంగ సంస్థల్లోని మూలధనం ప్రజలదే..
- మోదీ తన మిత్రులకు దోచిపెడ్తున్నారు
- రాష్ట్రంలో మరో మోదీ ఉన్నారు.. రోజూ ధరణిని చూస్తారు
- తన పేరిట ఎక్కువ భూములున్నట్లు చూసి సంతోషిస్తారు
- ఉదయాన్నే లేచి.. ప్రాజెక్టుల కమీషన్లు లెక్కిస్తారు
- మోదీ, కేసీఆర్ ప్రాణ స్నేహితులే.. లోక్‌సభ సాక్షిగా చూశా
- ముత్తంగి సభలో రాహుల్‌గాంధీ విమర్శలు

హైదరాబాద్,నవంబర్2(ప్రజామంటలు): ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే మోదీ సర్కారు చర్యలను అడ్డుకుంటాం. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు కుట్రలు జరుగుతున్నాయి. బీహెచ్ఈఎల్, బీడీఎల్, హెచ్ఏఎల్ వంటి సంస్థలను ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారు. ఆ సంస్థలకు ప్రభుత్వం తరపున సాయం అందించకుండా నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఈ కుట్రలను అడ్డుకుంటాం" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర బుధవారం 55వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ముత్తారంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన కేంద్రంలోని మోదీ సర్కారు, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీడీఎల్ సంస్థ ఆకాశ్ పృథ్వి వంటి క్షిపణులను ఉత్పత్తి చేసి.. దేశ రక్షణ శాఖకు అందజేసిందని.. అలాంటి సంస్థల కార్మికులు, ఉద్యోగులు, యాజామాన్యాల్లో ఇప్పుడు ప్రైవేటీకరణ మిగతా... 2లో




## జార్ఖండ్ సిఎంకు ఈడీ సమన్లు

- అక్రమమైనింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం
- జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్‌కు ఈడీ సమన్లు
- నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

రాంచీ,నవంబర్2(ప్రజామంటలు): జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ సమన్లు పంపింది. అక్రమ మైనింగ్‌కు సంబంధించి పీఎంఎల్ఏ కేసులో ఈ సమన్ పంపబడింది. గురువారం హేమంత్ సోరెన్‌ను విచారణకు పిలిచారు. ఈ కేసులో సోరెన్ సహాయకుడు పంకజ్ మిశ్రాను ఈడీ ఇప్పటికే అరెస్ట్ చేసింది. సోరెన్ సహచరుడు పంకజ్ మిశ్రా, అతని వ్యాపార సహచరులతో సంబంధం మిగతా... 2లో


## ప్రజానాడి




## ఎల్బీనగర్ పరిధిలో రిజిస్ట్రేషన్ల సమస్యకు చెక్

- జివో 118 విడుదల చేసినట్లు మంత్రి కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,నవంబర్2(ప్రజామంటలు): 15 ఏండ్ల పోరాటానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కారం చూపించిందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఏండ్ల తరబడి ఆయా కాలనీల్లో నెలకొన్న రిజిస్ట్రేన్ల సమస్యకు చెక్ పడింది. ఎల్బీనగర్ తో పాటు ఆరు నియోజకవర్గాల్లో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కోసం జీవో.118 తీసుకొచ్చామని మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్బీనగర్ లోని 36 కాలనీల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రెగ్యులరైజేషన్ కోసం తెచ్చిన జీవోపై న్యాయపరంగా చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ జీవోతో నగరంలోని మొత్తం 44 కాలనీల్లో సమస్య పరిష్కారం అవుతుందని మిగతా... 2లో






## 7 నుంచి 10వరకు ఈజిప్టులో క్లైమేట్ సదస్సు

- భారత్ బృందంలో ఉత్తమ్ కుమార్

హైదరాబాద్,నవంబర్2: కాంగ్రెస్ ఎంపీ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరో ఇద్దరు ఎంపీలతో కలిసి ఐక్యరాజ్యసమితి క్లైమేట్ సమ్మిట్ (సిఓపి 27)లో దక్షిణాసియా పార్లమెంటరీ రౌండ్‌టేబుల్‌లో భారత పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. పార్లమెంట్, మిగతా... 2లో




## ఎస్సై,కానిస్టేబుల్ పరీక్షలో 22 తప్పుడు ప్రశ్నలు

- డీజీపీ కార్యాలయం ముందు అభ్యర్థుల ఆందోళన

హైదరాబాద్,నవంబర్2(ప్రజామంటలు): పోలీస్ కానిస్టేబుల్ ఎగ్జామ్ లో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలని కానిస్టేబుల్ అభ్యర్థులు డీజీపీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఇటీవల జరిగిన ఎస్సై కానిస్టేబుల్ పరీక్ష పేపర్లో గందరగోళం జరిగిందని ఆరోపించారు. కానిస్టేబుల్ పరీక్షా పేపర్లో 22 ప్రశ్నలు తప్పు ఇచ్చారని, ఎస్సై పరీక్షా పేపర్లో 7 మల్టీపుల్ ప్రశ్నలు తప్పుగా ఇచ్చారని తెలిపారు. నెగిటివ్ మార్కులు పెట్టి అభ్యర్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను సైతం అమలు చెయ్యడం లేదన్నారు. తమ సమస్యలు తెలియ జేయడానికి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ మిగతా... 2లో

## నేడే మునుగోడు
# ఉప ఎన్నిక..

(మొదటి పేజీ తరువాయి)
సామాగ్రితో ప్రత్యేక బస్సుల్లో బయలు ఆయా కేంద్రాలకు దేరారు. ఈ క్రమంలో ఎన్నికల అధికారులు మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. చండూర్‌లోని డాన్ బాస్కో జూనియర్ కాలేజీలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బంది అక్కడకు వచ్చి పోలింగ్ సామాగ్రిని స్వాధీనం చేసుకుంటున్నారు. మెటీరియల్ తీసు కున్న




అనంతరం కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు వారిని పంపుతున్నారు. మునుగోడు అసెంబ్లీ నియో జకవర్గంలో గురువారంఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఉప ఎన్నిక బరిలో మొత్తం 47మంది అభ్యర్థులు అదృష్టం పరీక్షించుకుంటు న్నారు. ప్రధాన పార్టీల విషయానికొస్తే బీజేపీ నుంచి రాజగోపాల్ రెడ్డి, టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి బరిలో ఉన్నారు. మునుగోడు పరిధిలో 2,41,855మంది ఓటర్లు ఉన్నారు. వారంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు నియోజకవర్గంలో 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉప ఎన్నిక నేపథ్యంలో మునుగోడులో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. 105 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించిన అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 3,366 మంది పోలీస్ సిబ్బందితో పాటు.. 15 కంపెనీల కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాటు చేశారు. మునుగోడులో ఇప్పటికే ఓటర్ స్లిప్పులను పంపిణీ పూర్తికాగా.. ఎలక్షన్ కమిషన్ ఆన్ లైన్‌లోనూ వాటిని [illegible] అవకాశం కల్పించింది.

ప్రచారం ముగియడ[illegible] స్థానిక నేతలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కరపత్రాలు పట్టుకుని తమ పార్టీకే ఓటేయాలని కోరుతున్నారు. దీంతో అసలు సిసలు ప్రచారానికి రంగం సిద్ధమైంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు తాయిలాల పంపిణీ మొదలయ్యింది. నోటా కలిపి ఒక్కో ఈవీఎంలో మూడు బ్యాలెట్ యూనిట్లు అవసరం. ఇందుకోసం 1,192 బ్యాలెట్ యూనిట్లను సిద్ధం చేశారు. కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్లను 596 చొప్పున అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఉండే అవసరాలతో పాటు 10 శాతం అదనంగా సిద్ధం చేసి ఉంచారు అధికారులు. మునుగోడు నియోజకర్గంలో 2,41,855 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 50 మంది సర్వీస్ ఓటర్లు, 5,685 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. ఎన్నికలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 3,366 పోలీస్ సిబ్బందితో పాటు.. 15 కంపెనీల కేంద్ర బలగాలతో భద్రతను కట్టుదిట్టం చేయనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. యాప్ ద్వారా ప్రతి గంటకూ నేరుగా పోలింగ్ కేంద్రం నుంచి ఓటింగ్ శాతం నమోదవుతుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో బయటవారు ఉండకుండా ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, ఇతర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. నియోజకవర్గ సరిహద్దుల్లో 100 చెక్ పోస్టులు చేశారు. ఎన్నికలకు సంబంధించి పెద్ద మొత్తంలో ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధించడంతోపాటు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై ఎన్నికల సంఘం ఆరా తీస్తుంది. మండలానికి రెండు చొప్పున 14 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 14 స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు, మరో 14 వీఎస్‌టీ బృందాలు పని చేయనున్నాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పర్యవేక్షణ కోసం 7 మండలాలు, 2 మున్సిపాల్టీలకు ఒకటి చొప్పున తొమ్మిది బృందాలు ఏర్పాటు చేశారు. మొత్తం 51 బృందాలు పర్యవేక్షణలో ఉండనున్నాయి. ప్రలోభాల పర్వాన్ని నిరోధించేందుకు ఈసీ పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఏడు మంది ఐటీ అధికారుల నేతృత్వంలో బృందాలు, జిఎస్‌టి బృందాలు మునుగోడులో ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ తనిఖీలు చేస్తు న్నాయి. డబ్బులు, మద్యం, ఇతర తాయిలాలను పంపిణీ చేస్తున్నవారిపై, తీసుకున్నవారిపై కేసులు నమోదు చేయాలని ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.

# అఫ్ఘాన్‌లో తాలిబన్ల ఘాతుకం

### విద్యార్థినులపై కొరడాతో దాడి
### సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఘటన

**కాబూల్,నవంబర్2:** ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలపై అణచివేత కొనసాగు తోంది. విద్యార్థినులపై ఓ తాలిబన్ అధికారి కొరడాతో విరుచుకుపడ్డారు. ఈశాన్య ఆఫ్ఘనిస్థాన్‌లో బాదక్షన్‌యూనివర్శిటీ వెలుపల ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. తమను యూనివర్శి టీలోకి అనుమతించాలంటూ బురఖాలు ధరించిన కొంతమంది విద్యార్థినులు యూనివర్శిటీ గేటు వెలుపల నిరసన చేపడుతున్నారు. ఆగ్రహించిన తాలిబన్ మతవ్యవహారాల మంత్రతిత్వ శాఖకు చెందిన ఓ అధికారి వారిపై కొరడా ఝళిపించారు. విద్యార్థినులను అక్కడి పరుగులు పెట్టించారు. మహిళలు బహిరంగ ప్రదేశాల్లో తప్పనిసరిగా నిఖాబ్ (తల ముఖాన్ని కప్పి ఉంచే ముసుగు) లేదా బురఖా ధరించాలని తాలిబన్ ప్రభుత్వం హుకుం జారీ చేసిన సంగతి తెలిసిందే. ముఖాన్ని పూర్తిగా కప్పి ఉండేలా బురఖా ధరించాలని, లేకుంటే యూనివర్శిటీలోకి కూడా అనుమతించబోమని అధికారులు కరాఖండిగా చెప్పారు. దీంతో విద్యార్థినులు తమ విద్య హక్కు కోసం పోరాడుతూ.. నినాదాలు చేశారు. ఈ ఆందోళనలు తాలిబన్ ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించాయి.



ఈ ఘటనను మానవహక్కుల సంఘం సహా పలువురు అధికారులు ఖండించారు. తాలిబన్‌ప్రభుత్వం మొదటి నుండి క్రూరంగా ప్రవర్తిస్తోందని మానవహక్కుల సంఘం మండిపడింది. నిరసనకారులను కొట్టడం, ఆందోళనకు అంతరాయం కలిగించడం, ప్రదర్శనను కవర్ చేస్తున్న జర్నలిస్టులను నిర్బంధించడం, వేధించడం చేస్తోంది. అనధికార నిరసనలపై కూడా నిషేధం విధించింది. గతేడాది ఆగస్టులో తాలిబన్‌లు ఆఫ్ఘన్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకున్నప్పటి నుండి మానవ హక్కుల పరిస్థితి దిగజారడం గమనార్హం. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర దేశాల్లో ఆఫ్ఘనిస్థాన్ టాప్ లో ఉంది.

# ప్రచారంలో గాయపడి యశోదలో చికిత్స

### కార్యకర్తను పరామర్శించిన బండి సంజయ్

**హైదరాబాద్,నవంబర్2:** మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో గాయపడి మలక్ పేట్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ కార్యకర్త ఎం.రమేశ్ యాదవ్ ను బండి సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా అతడికి అందుతున్న వైద్యం పై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రమేశ్ యాదవ్ కుటుంబసభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. బీజేపీ కార్యకర్తలను కాపాడుకోవడం తమ బాధ్యత అని చెప్పారు. పూర్తిగా కోలుకునే వరకు రమేశ్ యాదవ్ కు తాము అండగా ఉంటామన్నారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ప్రభాకర్ కూడా బండి



సంజయ్ తో కలిసి రమేశ్ యాదవ్ ను పరామర్శిం చారు. టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలే బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయించారని బండి సంజయ్ ఆరోపించారు. మునుగోడులో చీరలు, డబ్బులు విచ్చలవిడిగా పంచి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికీ ఎలక్షన్ కమిషన్ చోద్యం చూస్తోందన్నారు. పోలీసులు, ఎలక్షన్ కమిషన్ టీఆర్ఎస్ ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నాయని విమర్శించారు. ప్రచార సమయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయించినా.. తాము సంయమనంతో వ్యవహరించామని బండి సంజయ్ చెప్పారు.

## ఎరువుల సబ్సిడీకి
# 51వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
సంగతి తెలిసిందే. ఈ దిశగా ఇథనాల్ సేకరణను మెరుగు పరచడానికి ధరను పెంచాలని నిర్ణయించింది.
ప్రస్తుతం పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్‌ను కలిపి అమ్ముతున్నారు. దీనివల్ల దేశానికి ఫారెక్స్ నిల్వల రూపంలో రూ.40 వేల కోట్లు ఆదా అయినట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి బుధవారం తెలిపారు. ఇదిలావుండగా జల వనరుల అభివృద్ధి, నిర్వహణ విషయంలో గత మే నెలలో డెన్మార్క్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. దీన్ని అనుసరించి నదీ జలాల నిర్వహణపై అధ్యయనం కోసం వారాణసీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుచేస్తారు.

## 1000 మంది
# రష్యా సైనికులు హతం

(మొదటి పేజీ తరువాయి)
మళ్లీ చర్చ మొదలైంది. ఆయన శరీరం రంగు మారిందని, ఆయన చేతులపై వింత గుర్తులు కనిపిస్తున్నాయంటూ వార్తలు వెలువడ్డాయి. బ్రిటిష్ రిటైర్డ్ ఆర్మీ అధికారి, హౌస్ లార్డ్స్ సభ్యుడు రిచర్డ్ డనాట్ మీడియాతో మాట్లాడుతూ.. పుతిన్ ఆరోగ్యం అంశాన్ని ప్రస్తావిం చారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నాడో లేదో తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఆయన చేతులు నల్లగా మారాయని, ఏదైనా ఇంజెక్షన్ తీసుకున్నప్పుడు ఇలా రంగు మారతాయని చెప్పారు. ఇతర భాగాల ద్వారా ఇంజెక్షన్లు తీసుకోలేనప్పుడు ఇలా చేతలకు చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. పుతిన్ అధునాతన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని ఇటీవల అమెరికా ఇంటెలిజెన్స్ నివేదిక పేర్కొంది. గతేడాది మార్చిలో ఆయనపై హత్యాప్రయత్నం జరిగిందని, కానీ త్రుటిలో తప్పించుకన్నారని వార్తలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైనప్పటి నుంచి పుతిన్ ఆరోగ్యంపై అనేక వదంతులు వినిపిస్తున్నాయి.

## జార్ఖండ్ సిఎంకు
# ఈడీ సమన్లు

(మొదటి పేజీ తరువాయి)
ఉన్న జార్ఖండ్‌లోని 18 ప్రదేశాలపై దర్యాప్తు సంస్థ జూలై 8న దాడులు చేసింది. రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న హేమంత్ సోరెన్ గతంలో గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ టైమ్‌లో కొన్ని లీజుల మంజూరు, సొంతంగా గనులు కేటాయించుకోవడంలో అక్రమాలకు పాల్పడ్డారనేది అభియోగం. కొన్నాళ్లుగా దీనిపై వివాదం కొనసాగుతుండగానే విచారణకు రావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. రాంచీలోని కార్యాలయానికే రావాలని సూచించింది. సీఎం హేమంత్ సోరెన్ నేరుగా విచారణకు రావాల్సిన పరిస్థితుల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలంటూ పోలీసులకు కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు లేఖ రాశారు. 42 కోట్లకుపైగా ఆస్తుల్ని ఈ మైనింగ్ లీజుల ద్వారా అక్రమంగా సంపాదించారంటూ సోరెన్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఐఏఎస్ అధికారితోపాటు సోరెన్ సన్నిహితుల్ని కూడా ఈ కేసులో చిక్కులు ఎదుర్కొంటున్నారు. మైనింగ్ కేసు హేమంత్ మెడకు చుట్టుకోవడం ఖాయమని, ఆయన్ను సీఎం పదవి నుంచి తప్పిస్తారంటూ కొద్ది నెలలుగా ప్రచారం జరుగుతోంది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్-9ం ప్రకారం సీఎం సోరెన్ నిబంధనలను ఉల్లంఘించారని బీజేపీ ఆరోపిస్తూ వస్తోంది. సీఎంగా ఆయనపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. ఇదే అంశంపై ఇటీవల బలపరీక్షకు వెళ్లిన సోరెన్ అందులో నెగ్గారు. అయినా ఈ మైనింగ్ కేసు ఆయన్ను వెంటాడుతూనే ఉంది. ఇటీవలే జార్ఖండ్ గవర్నర్ రమేష్ బైస్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఏ క్షణమైనా ఆటం బాంబ్ పేలుతుందంటూ కామెంట్ చేశారు. సీఎం హేమంత్ సోరెన్ అనర్హత వేటుపై రెండో అభిప్రాయం కోరినట్టు గవర్నర్ చెప్పారు. ఆటంబాబు పేలు తుందని ఆయన అనడం.. వారం రోజులకే ఈడీ నోటీసులు ఇవ్వడంతో ఇప్పుడు ఏం జరుగుతుందనేది ఉత్కంఠ రేపుతోంది. సాహిబ్‌గంజ్‌లో జరిగిన దాడిలో, పంకజ్ మిశ్రా ఇంటి నుండి ఈడీ ఒక కవరును కనుగొన్నారు. మీడియా కథనాల ప్రకారం, ఈ కవరులో ముఖ్యమంత్రి బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన చెక్‌బుక్ ఉంది.

# తన హత్యకు కుట్ర జరుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)
లేకుంటే.. సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బయటకు వెళితే ఇంటికి తిరిగొస్తామన్న నమ్మకం కేసీఆర్ హయాంలో లేకుండా పోయిందని ఈటల పేర్కొన్నారు. తన భార్య ప్రచారానికి వెళితే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీఆర్ఎస్ దాడులను చూస్తూ ఊరుకోబోమని.. దెబ్బకు దెబ్బ ఉంటుందన్నారు. దేశాన్ని పాలిస్తోన్న పార్టీలో తాను సభ్యుడినన్న విషయాన్ని కేసీఆర్ గుర్తుంచుకోవాలని ఈటల పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఖరీదైన ఎన్నికలు ఎక్కడ జరుగుతాయంటే తెలంగాణలో జరుగుతాయన్న పరిస్థితిని కేసీఆర్ తీసుకొచ్చారని ఈటల రాజేందర్ అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో ఎప్పుడూ లేని రాజకీయ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు సొంత ఆలోచనలు ఉండొద్దని..బానిసలుగా మార్చుకునే ప్రయత్నం చేశారన్నారు. గతంలో అటుకులు బుక్కి...ఉపాసం ఉండి ఎన్నికల్లో గెలిచామని చెప్పే కేసీఆర్..ఇప్పుడు ఎన్నికల్లో గెలిచేందుకు డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని మండిపడ్డారు.

హుజురాబాద్ ఉప ఎన్నికలో గెలిచి ఏడాది పూర్తయి సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడారు. 2021 ఏప్రిల్ 30న తనను అక్రమంగా టీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారని ఈటల రాజేందర్ అన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆరు నెలల తర్వాత హోరా హోరీ ఎన్నికల్లో 2021 నవంబర్ 2న హుజురాబాద్ ప్రజలు తనను ఆశీర్వదించారని చెప్పారు. 2021 నవంబర్ 2 తెలంగాణ ఆత్మగౌరవం గెలిచిన రోజని చెప్పారు. హుజురాబాద్ ప్రజలు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన రోజు అని వెల్లడించారు. హుజురాబాద్ ఎన్నికల్లో తాను గెలిచాక..ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు దీపావళి పండగ చేసుకున్నారని చెప్పారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో అధర్మం, దౌర్జన్యం, దుర్మార్గం మీద న్యాయం, ధర్మం గెలిచిందని ఈటల రాజేందర్ అన్నారు. డబ్బులు సంచులు, అధికారం, మద్యం ప్రజల విశ్వాసం ముందు చెల్లవని హుజురాబాద్ ప్రజలు తేల్చి చెప్పారన్నారు. అహంకారం, దౌర్జన్యం, దుర్మార్గాన్ని బొంద పెట్టే శక్తి ప్రజలకు మాత్రమే ఉంటదని చాటి చెప్పారని వివరించారు.

# మునుగోడు ఉప ఎన్నికకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)
చెప్పారు. హింసాత్మక ఘటనలకు అవకాశం ఉన్న కేంద్రాలను గుర్తించామని, రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 2వేల మంది పోలీసులతో బందోబస్తు కల్పించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం తొమ్మిది మంది సిబ్బంది ఉంటారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్న ఆయన.. చెక్ పోస్టులు గురువారం ఎన్నికలు ముగిసే వరకు ఉంటాయని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో హింసకు పాల్పడిన వారిని బైండోవర్ చేశామని, ఇప్పటి వరకు రూ.4కోట్ల నగదును సీజ్ చేసినట్లు వివరించారు. మరో వైపు మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్‌కు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. 2,41,855 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.

## ప్రైవేటీకరణను
# అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)
భయాందోళనలు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వ రంగ సంస్థల్లో మూలధనం అంతా దేశ ప్రజలదే. ప్రజల ఆస్తిని ప్రధాని మోదీ తన వ్యాపార మిత్రులకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ రకమైన కుట్రలను అడ్డుకుని తీరుతాం" అని ఆయన ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులకు హామీ ఇచ్చారు.
మోదీ తన వ్యాపార మిత్రులకు దోచి పెడుతుంటే.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాత్రం తన కుటుంబ సభ్యులకు పంచిపెడుతున్నారని మండిపడ్డారు. వారిద్దరూ ప్రాణస్నేహితులని.. ఆ విషయాన్ని పార్లమెంట్‌లో తాను స్వయంగా గమనించానని చెప్పారు. రైతు చట్టాలకు విపక్షాలన్నీ వ్యతిరేకంగా గళమెత్తితే.. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ మాత్రం మద్దతిచ్చిందని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిన అనేక బిల్లులు, చట్టాల ఆమోదానికి లోక్‌సభలో, రాజ్యసభలోనూ టీఆర్ఎస్ మద్దతు పలికిందన్నారు. ప్రతీ రోజు మోదీ ఏం చేస్తున్నారో తెలుసుకుని.. కేసీఆర్ అదే చేస్తున్నారని విమర్శించారు. "రాష్ట్రంలో మరో మోదీ(కేసీఆర్) ఉన్నారు. కేసీఆర్ రోజూ సాయంత్రం కుర్చొని ధరణి పోర్టల్ తెరిచి చూసుకుంటారు. అందులో ఎక్కువ భూములు కలిగి ఉన్న తన పేరే మొదటి స్థానంలో ఉండటం చూసి, సంతోషపడతారు. పొద్దున లేవగానే కేసీఆర్ నీటి పారుదల ప్రాజెక్టులలో కమీషన్ ఎంత వస్తుందో చూసుకుంటారు"అని విమర్శించారు.
పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్మును ప్రధాని మోదీ ఎక్కువగా తన ఇద్దరు, ముగ్గురు మిత్రుల జేబుల్లోకి తరలిస్తున్నారని రాహుల్ విమర్శించారు.



మిగతా సొమ్మును ఎమ్మెల్యేలు, ఎంపీల కొనుగోలు చేసేందుకు ఖర్చు చేస్తున్నారన్నారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని పడగొట్టారన్నారు. రాజస్థాన్‌లోనూ ఇదే తరహ ప్రయత్నం చేశారని, అనేక రాష్ట్రాల్లోనూ మోదీ ప్రతి పక్షాలు లేకుండా చేయాలన్న ధోరణిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ వ్యవహారం ఇలాగే ఉన్నదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల కొనుగోళ్ల విషయంలో మోదీ, కేసీఆర్ ఆలోచనలు ఒకే విధంగా ఉంటున్నాయన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ దేశంలో హింస, విద్వేషాన్ని ప్రేరేపిస్తున్నాయని విమర్శించారు. ఇందుకు వ్యతిరేకంగా ప్రజల్లో ప్రేమ, శక్తి కలిగించేందుకే తాను ఈ యాత్ర చేపట్టానన్నారు. సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్కమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై,కానిస్టేబుల్ పరీక్షలో
# 22 తప్పుడు ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)
శ్రీనివాస్ రావును కలవడానికి వచ్చామని కానిస్టేబుల్ అభ్యర్థులు చెప్పారు. ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలో క్వాలి÷ మార్కులు వచ్చినా లిస్ట్ లో పేరు మాత్రం లేదని ఆరోపించారు. ఇలాంటి ఇబ్బందులతో ఇప్పటికే 8 మంది అభ్యర్థులు ఆత్మహత్య చేసుకుని చనిపోయారని తెలిపారు. 12 రోజుల నుండి తిరుగుతున్నామన్న వారు.. 6 లక్షల 3 వేల మంది కానిస్టేబుల్ అభ్యర్థులు పరీక్ష రాశారన్నారు. అందులో లక్షా 90 వేల మంది మాత్రమే క్వాలి÷ అయ్యారని చెప్పారు. ఎస్సై 2 లక్షల 50 మంది పరీక్ష రాయగా.. 1 లక్ష 5 వేల మంది క్వాలి÷ అయ్యారని తెలిపారు. మిగిలిన వారి పరిస్థితి ఏంటి మరి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఎల్బీనగర్ పరిధిలో
# రిజిస్ట్రేషన్ల సమస్యకు చెక్

(మొదటి పేజీ తరువాయి)
చెప్పారు. మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేందుకే మినిమమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీ వసూలు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని మంత్రి కేటీఆర్ చెప్పారు. 8 ఏండ్ల క్రితం ఎల్బీనగర్ చౌరస్తా ఎట్లా ఉండే..ఇప్పుడు ఎట్లా ఉందో ఒక్కసారి ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు 12 వందల కోట్ల రూపాయలతో ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు నిర్మించామన్నారు. తాగునీటి కోసం రూ. 400 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారంపై.. సరూర్ నగర్ స్టేడియంలో మన నగరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సభలో మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## 7 నుంచి 10వరకు
# ఈజిప్టులో క్లైమేట్ సదస్సు

(మొదటి పేజీ తరువాయి)
యుఎస్ఎఐడి, షర్మ్-ఎల్-షేక్, ఈజిప్ట్‌లో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు నవంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు జరగనుంది. ఇంధన భద్రత, వాతావరణ మార్పుల పరిష్కారానికి ద్వైపాక్షిక ఒప్పందాలకు అతీతంగా దక్షిణాసియాలో ప్రాంతీయ ఇంధన సహకారాన్ని ఏవిధంగా పెంపొం దించుకోవచ్చనే దానిపై సంయుక్తంగా చర్చించడమే ఈ సమావేశం ఉద్దేశమని ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇది కొన్ని నెలల క్రితం ఆన్‌లైన్‌లో నిర్వహించిన మొదటి దక్షిణా సియా పార్లమెంటేరియన్ల సమావేశానికి కొనసాగింపుగా జరగనుందని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొనే వారు వచ్చే ఏడాది దక్షిణాసియా ఇంధన సహకారంపై ప్రాంతీయ పార్లమెంటరీ ఫోరమ్‌ను ప్రారంభించే సమావేశానికి ఇన్‌పుట్‌లు ఇవ్వాలని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇటీవలి కాలంలో వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నందున ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుందని ఒక ఉదాహరణను ఉటంకిస్తూ, దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతు పవనాల పొడిగింపు మరియు అధిక వర్షపాతం భారీ వరదలకు దారి తీసిందని వివరించారు. అదే విధంగా వడగాలులు చలి తీవ్రత, వర్షపాతం లేదా కరువు వంటి కాలానుగుణ పరిస్థితుల తీవ్రత భారతదేశంలోని మానవ జీవితాలపై మాత్రమే కాకుండా, మొత్తం ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. అందువల్ల, వాతావరణ మార్పుల వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు మొత్తం దక్షిణాసియా దేశాలు కలిసి పని చేయాలని ఆయన అన్నారు.
బంగ్లాదేశ్, భూటాన్, భారత్, నేపాల్, శ్రీలంక దేశాల నుంచి కనీసం ఇద్దరు పార్లమెంటేరియన్లను ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న లేదా భవిష్యత్తులో సంభవించే సమస్యలకు పరిష్కారాలను అందించే సిఫార్సులు మరియు సూచనలతో ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సు ముందుకు వస్తుందని ఆయన వివరించారు.

## ధాన్యం కొలుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**రాయికల్ నవంబర్ 02 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలనీ రైతు ఐక్య వేదిక మండల నాయకులు ఏలేటి జలంధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పాత్రికేయుల సమక్షంలో మాట్లాడుతూ.... ఇప్పటికె పది రోజుల నుండి వడ్ల కటింగ్ ప్రారంభం అయ్యాయి. కొనుగోలు కేంద్రాలలో వడ్లు పోసి రైతులు పడికాపు కాస్తున్నారు. ఆలస్యం అయిన కొద్దీ ధాన్యం రాశులు ఎక్కువై ఇటు రైతులకు, అటు కొనుగోలుదారులకు ఇబ్బందులు ఎక్కువ అయితాయి కాబట్టి తక్షణమే కొనుగోలు ప్రారంభించాలి. జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుకుంటున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.



## పరీక్షల కేంద్రలను పరిశీలించిన విద్యాశాఖ అధికారి

**నర్మెట్ట నవంబర్ 02 (ప్రజామంటలు):** స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము బుధవారం ఆకస్మికంగా పర్యటించి, ప్రస్తుతం





నిర్వహిస్తున్న అర్ధవార్షిక పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాన్ని కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ చంద్రబాను, రామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్యోతి బా పూలే హాస్టల్ లో విద్యార్థిని కి పాము కాటు

**పట్టించుకోని అధికారులు, యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**

**విద్యార్థినిని పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**హుజూరాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** హుజరాబాద్ లోని జ్యోతిబా పులే హాస్టల్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న స్ఫూర్తి అనే విద్యార్థిని కి



నాలుగు రోజుల క్రితం పాము కాటు వేయగా హుజరాబాద్ లోని గవర్నమెంట్ దవాఖాన కి తీసుకువెళ్ళారు. హాస్పిటల్ సిబ్బంది వరంగల్ లోని ఎంజీఎం కి పంపగా చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని విద్యార్థిని పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు. ఇలా జారిగి నాలుగు రోజులు అయినప్పటికీ కళాశాల యాజాన్యం పట్టించుకోవడం లేదని, ఫోన్ చేసిన రెస్పాండ్ కావడం లేదని కనుక పట్టించుకోని కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోనీ ప్రిన్సిపాల్ నీ సిబ్బంది నీ సస్పెండ్ చేసి విద్యార్థినికి న్యాయం చేయాలని వారు డిమండ్ చేశారు. లేనియడలా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి రామారపు వెంకటేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు లాద్యల శరత్, అనుదిప్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**భీమదేవరపల్లి నవంబర్ 02 (ప్రజామంటలు):** జోగులాంబ గద్వాల్ జిల్లాలో మంగళవారం పట్టపగలు ధరూర్ మండలంలోని రేవులపల్లె గ్రామానికి చెందిన మున్నూరు కాపు కులానికి చెందిన రఘు అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం నాయకులు పచ్చునూరి కరుణాకర్ తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితుని ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చునూరి కరుణాకర్, సాతురి చంటి, చిరంజీవి, శ్రీనివాస్, సుధాకర్, కాన్సిరాం లక్షయ్, కుమార్, సుధీర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో చాళుక్యుల నాటి త్రికూటాలయం

**డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా అంతటా చాళుక్యులు, కాకతీయ కాలం నాటి ఎన్నో అపురూపమైన దేవాలయాలు నిరాదరణకు గురై ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. గబ్బిలాలకు ఆవాసంగా మారుతున్నాయి. మరికొన్ని అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైనాయి. కొన్ని దేవాలయాలకు కొద్దిపాటి మరమ్మత్తులు చేసి ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రంగా మార్చుకోవచ్చు. వీటిలో జనగామ జిల్లా పాలకుర్తి మండలము లోని చెన్నూరు దేవాలయం ఒకటి.

**వివరాలలోకి వెళ్తే....**

ఔత్సహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ దశాబ్ద కాలంగా జనగామ జిల్లాలోని చరిత్రను వెలుగు లోకి తెస్తున్నారు. ఈ క్రమంలో చెన్నూరు గ్రామ చరిత్రను పరిశోధించారు. చెన్నూరు గ్రామం నుండి లక్ష్మక్క పల్లి వెళ్లే తోవలో పూర్వపు పాత చెరువు లేదా రిజర్వాయర్ కట్ట దిగువన పరుపు బండపై త్రికూటాలయం ఉంది. సామాన్య శక సంవత్సరం 9లేదా 10 వ శతాబ్దంలో కొలనుపాక కేంద్రంగా చేసుకొని పాలించిన కల్యాణి చాళుక్యుల నాటి దేవాలయం. ఆలయం చుట్టూ చెక్కిన బలమైన రాతి పలకలతో నిర్మించిన ప్రాకారం (ప్రహరీ) ఉంది. ప్రాకారం గోడ మధ్యలో తూర్పు ముఖ ప్రవేశ ద్వారం కలిగి ఎత్తైన రెండంతస్తుల మంటపం ఎంతగానో ఆకర్షిస్తుంది. దేవాలయం వెలుపలి వైపు లోపల వైపు విశ్రాంతి తీసుకోవడానికి మంటపం దిగువన ఎత్తైన వేదికలు ఉన్నాయి . త్రికూటాలయ నిర్మాణం సాధారణంగ ఉంటూనే ప్రత్యేకతను చాటుతుంది. మూడు దేవాలయాలను ఒకే సముదాయంగా నిర్మించి త్రికూటాలయంగా మార్చారు.ప్రతి గుడి వెలుపలి వైపు మందంగా ఉన్న 3 x 3 చొప్పున రాతి పలకలను మాత్రమే ఉపయోగించి గదుల నిర్మాణం చేశారు. బాగా కాల్చిన ఇటుకలతో మూడు ఆలయాలపై పిరమిడ్ ఆకారంలో మూడు గోపురాలు నిర్మించబడ్డాయి గోపురాల పైభాగంలో శిఖరాలు , కలశం కూల్చివేసినట్లు తెలుస్తున్నది. గర్భగుళ్ళకు ఎదురుగా నాలుగు స్తంభాలతో మంటపం ఉంది . ప్రతి గర్భగుడికి ముందు ఒక అంతరాలం ఉంది. గర్భగుడి పైభాగాన అష్టకోణం డిజైన్ చెక్కిన రాతి పలక కనిపిస్తుంది.అంటారాలయల ప్రవేశ ద్వారానికి ఇరువైపులా మూడేసి చొప్పున గాలి వెలుతురు రావడానికి రంధ్రాలు ఉన్నాయి. అయినప్పటికీ చీకటిగా ఉండడంతో గబ్బిలాలకు ఆవాసంగా మారింది. ఒక గర్భగుడిలో శివలింగం ఉంది. మరొక దానిలో తిరగ వేసిన పాన మట్టం





ఉంది. ఇతర దేవతామూర్తులు గాని, ఇతర శిల్పాలు గాని లేవు. ఆలయం బయట తలలేని ఒక నంది విగ్రహం, ఒక పానమట్టం ఉన్నాయి. చుట్టూ పంటపొలాలు , పక్కనే రిజర్వాయర్ ఉండడంతో ఆలయ ప్రాంత పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయి. పర్యటక శాఖ మరమ్మత్తులు చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే ఉపయోగకరంగా ఉంటుందని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఆదాయపు పన్ను రద్దుకు పెన్షనర్ల పోస్ట్ కార్డుల ఉద్యమం

**కోరుట్ల నవంబర్ 02 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పదవీ విరమణ చేసిన ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండల శాఖల పెన్షనర్స్ అసోసియేషన్ ల ప్రతినిధులు కోరుట్ల డివిజన్ ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సమావేశమైప్రధాన మంత్రికి పోస్ట్ కార్డులపై వినతులు రాసి ఆ కార్డులను ప్రదర్శిస్తూ ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రిని కోరుతూ నినాదాలు చేశారు. ఆ తర్వాత పెన్షనర్స్ ర్యాలీగా పోస్ట్ అఫిసుకు వెళ్లి పోస్టల్ డబ్బాలో పోస్ట్ కార్డులు వేశారు. ప్రత్యేకంగా ప్రధాన మంత్రికి,కేంద్ర ఆర్థికమంత్రికి రిజిస్టర్ పోస్టుద్వారా లేఖలు పంపారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... గత నాలుగు ఏళ్లుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినప్పటికీ కేంద్రం పట్టించుకోకుండా ఉండడం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే డిసెంబర్ చివరి వారంలో మళ్లీ ఢిల్లీ వెళ్లి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ధర్నాలు చేసి రాష్ట్ర ఎంపీలను, కేంద్ర మంత్రులను కలిసి తమ డిమాండ్ ను పార్లమెంట్ లో వినిపించాలని కోరుతామన్నారు. 35 ఏళ్లుగా ప్రభుత్వంకు, ప్రజలకు సేవలందించిన పెన్షనర్స్ కు ఇచ్చే గౌరవభృతి పై ఆదాయపు పన్ను వసూలు చేయడం సరికాదన్నారు. అనంతరం టీ పెన్షనర్స్, సీనియర్ సీటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి గా, రెవెన్యూ ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడుగా రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ సీటీజన్స్ కు, పెన్షనర్స్, రెవెన్యూ ఉద్యోగులకు విశిష్ట సేవలు అందిస్తున్న హరి అశోక్ కుమార్ ను ఆర్డీవో వినోద్ కుమార్ ఆర్డీవో కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో



అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటెడి రాజ్ మోహన్, కోశాధికారి నల్లాల లక్ష్మీనారాయణ, సైఫోద్దీన్, చిలుక గంగారాం, టి. స్వామి, మల్కయ్య, టి. రాజయ్య, గోపాల్, శ్రీరాములు, సాధిక్ అలీ, కోరుట్ల, మెట్ పల్లి, డివిజన్ ల, మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

● **ఓటమి భయంతోనే టిఆర్ఎస్ గుండాల దాడి**

**నర్మెట్ట నవంబర్ 02 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజునాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ, కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.... మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పలివెల గ్రామంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ప్రచారం చేస్తుండగా కావాలని టార్గెట్ చేసి టిఆర్ఎస్ గుండాలు దాడికి దిగారని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు స్వచ్ఛభతికే రోజులు లేకుండా పోయాయని కెసిఆర్ ఒక నియంత పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓటమి ఖాయమన్న భయంతోనే బిజెపి నాయకులపై టిఆర్ఎస్ గుండాలు దాడికి పాల్పడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ గుండాలు ఎన్ని దాడులు చేసినా భయపడదేలేదని మీ ఉడుత ఊపులకు తాటాకు చప్పులకు కుందేలు భయపడతాయేమో కానీ బిజెపి కార్యకర్తలు ఎవ్వరు భయపడరు అని అన్నారు. కెసిఆర్ కుటుంబ ప్రభుత్వాన్ని కూల్చెంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి బీజేపీ కార్యకర్త పోరాడుతామని అన్నారు. పలివెల గ్రామంలో ఈటెల రాజేందర్ పై దాడి చేసిన టిఆర్ఎస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసీఆర్ ప్రభుత్వానికి మునుగోడు ఉప ఎన్నికల్లో మూడో తారీఖున బిజెపికి ఓటు వేసి కేసిఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ఎప్పుడో ఫిక్స్ అయ్యారని వారు అన్నారు. టిఆర్ఎస్ గుండాలు ఎన్ని దాడులు చేసిన ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో బిజెపి గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగొని ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు బండి శ్రీను,సీనియర్



నాయకులు షాతేల్లి రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోకల శేఖర్, బిజెపి మండల కార్యదర్శి పబ్బోజు నవీన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కోర్ర సాయినాథ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అవినాష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు భూక్య శ్రీను, బైకన్ రంజిత్, ఓ బీసీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి మధు, భూత్ అధ్యక్షులు ఇట్టబోయిన రాజు, కిరణ్, రాజు, దేవేందర్, చెవుల రాజు, ఆంజనేయులు, నాగేష్, హుస్సేన్, శ్రీశాంత్, తిరుమలేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరం

**రాయికల్ నవంబర్ 02 (ప్రజామంటలు):** రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇటిక్యాల క్రాస్ రోడ్డు వద్ద ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరంలో 94 మందికి షుగర్, బిపి నిర్ధారణ పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎద్దండి దివాకర్ రెడ్డి, డీసీ బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రంజిత్, కోశాధికారి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షుడు మచ్చ శేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, ఆర్.ఎం.పి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ జెఎసి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**మల్లాపూర్ నవంబర్ 02 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో గల్ఫ్ జేఏసీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిల్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికుల వేలకోట్ల కష్టార్జితాన్ని



ఫారెక్స్ ( విదేశీ మారకద్రవ్యం) దోచుకుంటూ గల్ఫ్ కార్మికుల సంరక్షణ, సంక్షేమం మరచి గల్ఫ్ కార్మికుల సమస్యల్ని గాలికి వదిలేసారని అన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మికులు కార్మికుల కుటుంభాలంతా కలసి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బుక్య గోవింద్ నాయక్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కోసం నిస్వార్థంగా పాటుపడుతున్న గల్ఫ్ జేఏసీ కి అభినందనలు తెలిపారు. పొట్టకూటి కోసం విదేశాలు పోయిన కార్మికులకు సంక్షేమ బోర్డు యొక్క అవసరాన్ని, ఆవశ్యకతను, గల్ఫ్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎంఎల్ఎ దృష్టికి తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ సోమ నాగార్జున రెడ్డి, మరిశెట్టి మహేష్ మరియు గల్ఫ్ జేఏసీ నాయకులు, గల్ఫ్ కార్మికులు, కార్మికుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిత్యం జరుగుతున్న ఇసుక దందా

**ఎల్కతుర్తి నవంబర్ 02 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో నిత్యం జరుగుతున్న ఇసుక రవాణాను అరికట్టాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వము నిరుపేదలకు సర్వే నెంబర్ 73లో 23



ఎకరాల ఆ సైడ్ భూమిని కేటాయించారు. ఈ భూమిలో కూడా కొంతమంది వ్యక్తులు ఫిల్టర్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం సోషనీయమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చొరవ తీసుకొని అక్రమం ఫిల్టర్ ఇసుక తీసుకొని తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ఈ విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ తూముల సదానందం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కుమారస్వామి జిల్లా నాయకులు తాళ్లపల్లి ఐలయ్య, మండల అధ్యక్షులు అంబాల ఆనంద్, ఆర్య రాజు, అంబాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ గా తాళ్లపల్లి అశోక్

**భీమదేవరపల్లి నవంబర్ 02 (ప్రజామంటలు) :** తెలంగాణ అంబేద్కర్ సంఘం భీమదేవరపల్లి మండల కన్వీనర్ గా గాంధీనగర్ గ్రామానికి



చెందిన తాళ్లపల్లి అశోక్ ను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, తూముల సదానందం ప్రకటించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ భావజాలాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లూరి కుమార్ స్వామి, తాళ్లపల్లి ఐలయ్య, అంబాల ఆనంద్, ఆర్యన్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకట్ బల్మూర్ జన్మదిన వేడుకలు

**హుజురాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సమ్మెట సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిత్యం జనంలో ఉంటూ, జనం కోసం



పనిచేస్తూ అలుపెరగని సైన్యంలా ముందుకు పోతున్న ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి వెంకట్ బల్మూర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్మురి వెంకట్ భవిష్యత్తు లో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకున్నారు.

# బిజెపి మునుగోడు పరీక్షలో నెగ్గేనా?

బిజెపి విసిరిన సవాల్ కారణంగా వచ్చిన మునుగోడు ఉప ఎన్నికలో ఎవరు పైచేయి సాధిస్తారన్నది ఓటర్లు నిర్ణయించనున్నారు. రాజగోపాల్ రెడ్డితో రాజీనామా చేయించి మళ్లీ ఉప ఎన్నికను తీసుకుని రావడం ద్వారా తెలంగాణలో ఏడాది ముందే ఎన్నికల సవాల్ విసిరారు. బిజెపి తన బలిమిని చాటుకునే ఉన్నిక తప్ప మరోటి కాదు. సొంతంగా బలం లేకున్నా..ప్రజల్లో ఆదరణ లేకున్నా..రాజగోపాల్ రెడ్డి ద్వారా మరో సీటును పెంచుకుని, ఇక్కడ అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌కు సవాల్ విసిరిన ఎన్నికగా భావించాలి. అంతేకాదు.. తెలుగు రాష్ట్రాల్లో పాగా వేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బిజెపికి ఈ ఉప ఎన్నిక ఒక ఊతకర్ర కానుంది. ఎపిలో కూడా ఇలాంటి సవాళ్లే విసురుతున్నారు. అయితే అక్కడ ఈటెల రాజేందర్, రాజగోపాల్ లాంటి సొంత ఇమేజ్ కలిగిన నేతలు లేరు. ఓ రకంగా చెప్పాలంటే ఇది ప్రజలకు సంబంధం లేని ఉప ఎన్నికగా భావించాలి. అధికార టిఆర్ఎస్‌ను తొడగొట్టేందుకు వచ్చిన ఉప ఎన్నికగా మాత్రమే చూడాలి. మొత్తంగా అనివార్యంగా వచ్చిన ఈ ఉప ఎన్నికతో ఛరిష్మా బిజెపిదా లేక టిఆర్ఎస్‌దా అన్నతి తేలనుంది. అలాగే దివంగత పాల్వాయి గోవర్ధన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పట్ల ప్రజలకు ఏ మాత్రం అభిమానం ఉన్నదన్నది కూడా ఓటర్లు తేల్చబోతున్నారు. ఈ ఎన్నికను తీవ్రంగా తీసుకోడానికి ప్రజలకు ఒక్క కారణం కనిపించడం లేదు. ఎవరికి ఓటేయాలో ఎవరికి ఓటేయకేడదో కూడా తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉన్నారు.

బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమీ లేదు. ఇరు పార్టీలు రెచ్చగొట్టుకునే విధంగా విషప్రచారం సాగించారు. పరస్పర విమర్శలతో ప్రజలను వెర్రివాళ్లను చేశారు. ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడానికి జరుగుతున్న ఎన్నికగా వర్ణించడం మాత్రం ప్రజలను వంచించడ మే కాగలదు. ప్రజల కోసమే తాను రాజీనామా చేశానని బిజెపిలో చేరిన రాజగోపాల్ ప్రకటించడం కన్నా దౌర్భాగ్యం లేదు. ప్రజల కోసమే అయితే రాజీనామా చేయాల్సిన అసవరం లేదు. నిలబడి నిగ్గదీసి కొట్లాడాల్సింది. కానీ బిజెపి కోసం ..తన కోసం మాత్రమే రాజీనామా చేశారు. ఇప్పుడీ ఉప ఎన్నికలో రాజగోపాల్ గెలిస్తే సవాల్‌ను ప్రజలు ఆమోదించినట్లు అవుతుంది. టిఆర్ఎస్ గెలిస్తే బిజెపికి అంత సీన్ లేదని చెప్పడానికి ఉపయోగపడుతుంది. కాంగ్రెస అభ్యర్థి స్రవంతి గెలిస్తే ఉన్న సీటును నిలబెట్టుకుని కాంగ్రెస్‌కు తిరుగులేదని, ప్రజల్లో అభిమానం చెక్కుచెదర లేదని చెప్పుకోవడానికి వీలు కలుగుతుంది.



అందుకే ఈ ఎన్నికలు తీసుకురాబోయే మార్పు గురించి సగటు మనిషి ఆందోళనలో ఉన్నాడు. ఎవరికి ఓటేసినా ప్రయోజనం లేదు గనుక ఎవరికి ఓటేయాలన్న సందిగ్ధంలో ఓటరు ఉన్నాడు. ఇక టిఆర్ఎస్ ప్రభుత్వ విషయానికి వస్తే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించిన ప్రతిచోటా ప్రభుత్వం అతి తక్కువ నిధులు ఇచ్చింది. అభివృద్ధి గురించి పట్టించు కోలేదు. ఎమ్మెల్యే ఎవరున్నా చేయాల్సిన పనులు చేయ లేదు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరేంత వరకు ఆ నియోజకవర్గాల ను ప్రభుత్వం పట్టించుకోలేదు. టీఆర్ఎస్ నాయకులు వాదిస్తున్నట్టు 99 శాతం మంది ఓటర్లకు సంక్షేమ పథకాలు ఇప్పటికే అందడం నిజమే అయితే ఈ ఎన్నికల గురించి టీఆర్ఎస్ నిశ్చింతగా ఉండాలి. తెలంగాణ పేరు మీద ఇచ్చిన హామీలకు, చేసిన పనులకు, మునుగోడు ప్రజల పట్ల టీఆర్ఎస్ ప్రవర్తనకు మధ్య పొంతన లేదు. అందుకే ప్రజలమీద నమ్మకం లేక, ప్రభుత్వమంతా మునుగోడులో తిష్ఠ వేసింది. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్లు ఇలా పార్టీ నేతలంతా ఇకకడే కాం వేశారు. కులాలవారీగా ఆత్మీయ సమ్మేళనాలు, కొనుగోళ్లు, అమ్మకాలు, కొత్త వాగ్దానాలు, సర్వశక్తులు మోహరిం చారు. అయినా భయం వెన్నాడుతూనే ఉంది. ఈ ప్రాంత రైతులు 2005 నుండి పెండింగ్‌లో ఉన్న ఉదయ సముద్రం రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని అడుగుతూనే ఉన్నారు. అది పూర్తయితే మూడు మండలాల్లో భూగర్భజలం పెరుగుతుంది. హైదరాబాద్‌కు వెళ్లలేని అమ్మాయిలు కాలేజీ చదువులు మానేస్తున్నారని, కుర్రాళ్లకు పని లేకపోవడం వల్ల ముంబై వలస వెళ్తున్నారని ఎమ్మెల్యేకు చాలాసార్లు చెప్పారు. 2014 తర్వాత మిషన్ భగీరథ పనులు జరగడం వల్ల ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం మాత్రం వచ్చింది. అది మాత్రమే ఉమ్మడి అభివృద్ధి పథకం. రైతుబంధు పథకం కౌలు రైతులను కౌలు రైతులుగానే మిగిల్చింది. ఆసరా పెన్షన్ నత్తనడకన సాగుతోంది. మునుగోడు నియోజకవర్గంలో గొర్రెల పెంపకానికి అర్హులైన వారిలో కొందరికే పథకం దక్కింది. ఈ ఉప ఎన్నిక రాగానే మిగిలిన వారందరికీ ఆగమేఘాల మీద నగదు మంజూరు చేసింది. పాలక పక్ష కార్యకర్తల చేతివాటం వల్లనే గొర్రెల పథకం నగదు బదిలీ పథకంగా మారిపోయింది. ఈ ఎన్నికల కంటే వచ్చే ఏడాది రాబోయే ఎన్నికలు టీఆర్ఎస్‌కి ప్రాణసంకటం కాబట్టి ఇప్పుడు ఆ పార్టీని ఓడగొడితే వచ్చే ఎన్నికల లోపు అన్ని పథకాలు ప్రజలకు వచ్చి వాలుతాయని కొందరు వాదించిన సందర్భం కూడా ఉంది. కులాల వారీగా లబ్దిదారులను తయారు చేయడం వల్ల ప్రతి కులం ఇతర కులంతో పోల్చుకొని తాము వివక్షకు గురవుతు న్నామని భావిస్తాయే తప్ప ప్రజలందరినీ మార్కెట్ దోపిడీ చేయడానికి ప్రభుత్వం సహకరిస్తున్నదనే వాస్తవాన్ని గుర్తించలేరు. మునుగోడులో బీజేపీకి 2014లో వచ్చిన ఓట్లు 2018 కల్లా సగానికి సగం తగ్గి పోయాయి. ఆ పార్టీకి 12 వేల పైచిలుకు ఓట్లు వస్తే కాంగ్రెస్ తరపున పోటీ చేసిన రాజగోపాల్ రెడ్డికి 99 వేల ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఈ నియోజకవర్గం నుంచి మరిన్ని తక్కువ ఓట్లు పడ్డాయి. అయితే ఉత్తరాదిన వీస్తున్న గాలిని ఇక్కడికి తీసుకురావాలనేది బిజెపి ప్రయత్నం. అందుకే ఈసారి వ్యూహం మార్చింది. గత మూడు ఎన్నికల్లో నిలబెట్టి న సగటు అభ్యర్థిని కాదని ఈసారి 300 కోట్ల ఆస్తులున్నట్టుగా చెబుతున్న రాజగోపాల్‌రెడ్డితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లోకి దింపింది. మొత్తంగా ఇప్పుడు ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి. ఎందుకు ఆదరించాలన్నది కూడా ముఖ్యమే. ఎవరో ఒకరికి ఓటేయాలి కనుక ఎవరికి ఓట వేశారో ఆదివారం జరిగే కౌంటింగ్‌లో తేలిపోనుంది.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## పవిత్ర భోజనం

పౌండ్రకుడు అనే గురువు తన శిష్యబృందంతో వివిధ ఊర్లు తిరుగుతూ ఆయా ఊర్లలోనిదేవాలయాల్లో, సత్రాలలో పురాణాల్ని, ఉప నిషత్తులను గురించి వాటిలోని మంచిని,దాగిన రహస్యాల్ని ఉపన్యాసా లుగా చెప్పి ప్రజలను చైతన్య పరిచేవాడు.



ఆ ఊర్లలో బస చేసినపుడు ఆయనకు, ఆయన శిష్యబృందానికి ఆ ఊర్లలో డబ్బుగల వాళ్ళు దాన ధర్మాలు చేసే మంచి వారు వారికి భోజన వసతి సదుపాయాలు సమకూర్చేవారు.

కొందరి ఇళ్ళలో భోజనం ఎంతో అద్భుతంగా ఉండేది! ఆ భోజనం తిన్న తరువాత వారికి అత్యంత సంతృప్తి కలగడమే కాకుండా వారి మొహాల్లో ఏదో కొత్త కాంతి కనబడేది!

ఆ మార్పులు శిష్యులకే ఆశ్చర్యం కలిగించేవి. ఈ విషయంమీద గురువు పౌండ్రకుడిని ఆ తృప్తికి, మొహాల్లో కాంతికి కారణం అడిగారు.

పౌండ్రకుడు చిరునవ్వుతోఈ విధంగా చెప్పాడు.

"ఎవరైతే న్యాయబద్ధంగా సంపాదిస్తూ, దాన ధర్మాలు చేస్తుంటారో వారి ఇంటిలోని భోజనాల్లో రుచేకాక, ఆ పవిత్రత వలన ఒక వింత శక్తి లేక దైవ శక్తి కలుస్తుంది. అందుకే ఆ భోజనాలు రుచిగా ఉంటాయి, దేవాలయాల్లో ప్రసాదంలాగ, ఆ భోజనం తిన్నవారికి వారికి తెలియకుండానే వారి మనసుల్లో మంచి ఆలోచనలు శరీరంలో ఒక పవిత్ర కాంతి సంతరించు కుంటుంది!అని వారి సందేహాన్ని నివృత్తి చేశారు.

అప్పుడే అక్కడికి వచ్చిన ఒక బిచ్చగాడి మొహంలో కూడా ఒక వింత కాంతి వారికి కనబడింది!

"నీవు వీరి ఇంట్లోనే బిక్ష తీసుకుంటున్నావా? తాము బిక్ష తీసుకున్న ఇంటిని చూపి అడిగాడు పౌండ్రకుడు.

"అవును స్వామీ, వీరి ఇంట్లో బిక్ష తీసుకుంటేనే నాకు తృప్తి,వీరి భోజనం తింటే నాకు మంచి ఆలోచనలు వస్తాయి, త్వరలోనే ఈ బిక్షాటన మానేసి చేతనైనంతలో ఈ ఊరి శివాలయం వద్ద కొబ్బరికాయల వ్యాపారం పెట్టుకుందామనుకుంటున్నాను" మంచి మనసుతో చెప్పాడు బిక్షగాడు.

"చూశారా న్యాయబద్ధమైన సంపాదనతో దానధర్మాలతో మంచి మనసుతో తయారు చేసిన భోజనం కేవలం రుచినేకాదు,మెదడును బుద్ధిని మెరుగుపరుస్తుంది" చెప్పాడు పౌండ్రకుడు.


ఆ ఇంటి కుటుంబాన్ని పౌండ్రకుడు మనసారా దీవించి శిష్య బృందంతో మరొక ఊరికి బయలు దేరాడు

**– కంచనపల్లి వేంకట కృష్ణారావు**
**9348611445**

## వేద భారతావనిలో ప్రముఖుడు యాజ్ఞవల్క్యుడు

**శ్లో.. వందేహం మంగళాత్మానం భాస్వంతం వేద విగ్రహమ్,**
**యాజ్ఞవల్క్యం ముని శ్రేష్ఠం జిష్ణుం హరి హర ప్రభుమ్,**
**శ్లో.. జితేంద్రియం జితక్రోధం సదా ధ్యాన పరాయణమ్,**
**ఆనందనిలయం వందే యోగానంద మనీశ్వరమ్‌బీ**
**శ్లో.. ఏవం ద్వాదశ నామాని త్రికాలే యః పఠే న్నరఃబీ యోగీశ్వర ప్రసాదేన విద్యావాన్ ధనవాన్ భవేత్...**

యాజ్ఞవల్క్య మహర్షి ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే యాజ్ఞ వల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్య కోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించాడు. పూర్వం కురుపాంచాల దేశంలో గంగానదీ తీరాన చమత్కార పురం అనే నగరంలో ఉండే యజ్ఞవల్క్యుడు అనే మహర్షి, ఆయన భార్య సునందలకు జన్మించినవాడే యాజ్ఞ వల్క్యుడు. యాజ్ఞవల్క్యుడు భాష్కలుడి దగ్గర ఋగ్వేదాన్ని, జైమిని మహర్షి దగ్గర సామవేదాన్ని, అరుణి దగ్గర అధర్వణ వేదాన్ని నేర్చుకున్నాడు. వైశంపాయన మహర్షి దగ్గర యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి అహంకారం, విద్యామదం లాంటివి కలిగాయి. ఆ



విషయాన్ని గురువు గ్రహించాడు. యాజ్ఞవల్క్యుడిలో నానాటికీ విద్యామదం అధికం అయింది. అది ఆత్మాభిమానమని యాజ్ఞవల్క్యుడు అనుకున్నాడు. ఓ రోజున వైశంపాయనుడు తన మేనల్లుడు అధర్మమార్గంలో సంచరిస్తున్నాడని తెలుసుకొని కోపం పట్టలేక కాలితో అతడిని తన్నాడు. బ్రాహ్మణుడిని కాలితో తన్నటం బ్రహ్మహత్యతో సమానమని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని వైశంపాయనుడు కోపం చల్లారిన తర్వాత గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇక ఆ పాపాన్ని ఎవరు పోగొడతారా అని మదన పడసాగాడు. ఆ విషయాన్ని గమనించిన యాజ్ఞవల్క్యుడు గురువు దగ్గరగా వెళ్ళి ఆ పాపాన్ని పోగొట్టడం తనవల్ల తప్ప మరెవరివల్లా కాదని గర్వంగా అన్నాడు. తనపాపం పోవటం అటుంచి అంతటి కష్టకాలంలోను శిష్యుడు అంత గర్వంగా మాట్లాడటం గురువుకు కోపం తెప్పించింది. ఇక తాను ఎలాంటి విద్యలు అతడికి నేర్పబోనని, అప్పటిదాకా నేర్పిన వాటి నన్నింటినీ కక్కి (ఏవీ గుర్తుంచు కోకుండా మరిచిపోయి) వెళ్ళిపొమ్మని అన్నాడు. గురు ద్రోహానికి అదే తగిన శిక్ష అని అన్నాడు. అయితే అప్పటికి యాజ్ఞవల్క్యుడు తాను ఆత్మాభిమానం పేరున గర్వభావాన్ని కలిగివున్నానని తెలుసు కొన్నాడు. క్షమించమని గురువును వేడుకొన్నా లాభం లేకపోయింది. అయితే తనవంతు బాధ్యతగా యాజ్ఞవల్క్యుడు తన తపోబలంతో గురువుకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టి తాను నేర్చుకొన్న వేదాలను అక్కడే రక్తరూపంలో కక్కి వెళ్ళి పోయాడు. అయితే ఎంతో విచిత్రంగా యాజ్ఞవల్క్యుడు విసర్జించినదాన్ని కొన్ని తిత్తిరి పక్షులు గ్రహించి, అవి తిరిగి ఆ వేదసారాన్ని పలికిన పలుకులే తైత్తిరీయోపనిషత్తుగా ప్రసిద్ధికెక్కాయి.

గురువు దగ్గర నేర్చుకున్నదంతా అక్కడే వదిలివేసిన యాజ్ఞ వల్క్యుడు ఆత్మస్థైర్యంతో సూర్య భగవానుడిని ఆరాధించి ఆయన కరుణకు పాత్రుడై శుక్ల యజు ర్వేదాన్ని నేర్చుకున్నాడు. తర్వాత సరస్వతీదేవిని ఉపాసించి సమస్త విద్యలూ అభ్యసించాడు. ఉత్తమోత్తమ విద్యాధిపతిగా యాజ్ఞవల్క్యుడు పేరుతెచ్చు కున్నాడు. కణ్వుడు లాంటి ఉత్తమ శిష్యులు ఆయనదగ్గర శిక్షణ పొందాడు.

ఒకసారి జనకుడు యాగం చేస్తూ మహర్షులందరినీ ఆహ్వానించాడు. యాజ్ఞవల్క్యుడికి ఆహ్వానం వెళ్ళింది. అలా మహర్షు లందరూ రాగానే జనకుడు మీలో ఎవరు గొప్ప విద్యా వంతులైతే వారొచ్చి ఇక్కడున్న ధనరాశులను తీసుకు వెళ్ళవచ్చు అని అన్నాడు. రుషు లంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకొని తామందుకు అర్హులం కామను కొంటూ ఊరకనే కూర్చున్నారు. యాజ్ఞవల్క్యుడు మాత్రం లేచి తన శిష్యులను పిలిచి ఆ ధనరాశులను తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు.

యాజ్ఞవల్క్యుడి ధైర్యాన్ని చూసిన తర్వాత అతడితో శాస్త్ర విషయాల్లో పోటీకి దిగి యాజ్ఞ వల్క్యుడిని అనర్హుడిగా నిరూ పించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో జనకుడు ఆ రుషిని గొప్పగా పూజించి సత్కరించాడు. జనకునికి ఆయన అనేక ఆధ్యాత్మిక విషయాలను వివ రించి చెప్పాడు. ఓ రోజున విశ్వావసుడు అనే గంధర్వుడు యాజ్ఞ వల్క్యుడి వద్దకు వచ్చి, తత్త్వాన్ని ఉపదేశించమని కోరి ఎంతో నేర్చుకొని యాజ్ఞవల్క్య దంతటి గొప్పవాడు మరొకడు లేడని ఆ మహర్షికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి వెళ్ళి పోయాడు. అనంతరకాలంలో ఆ రుషి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాడు.

ఆ రోజుల్లో కతుడు అనే ఒక రుషి ఉండేవాడు. ఆయనకు కాత్యాయని అనే పేరున్న కూతురుండేది. ఆమెను యాజ్ఞవల్క్యుడి కిచ్చి పెళ్ళిచేశారు పెద్దలు. అయితే మిత్రుడు అనే పేరున్న ఒక బ్రాహ్మణుడి కుమార్తె, పండితురాలైన గార్గి అనే ఆమె శిష్యురాలు అయిన మైత్రేయి యాజ్ఞవల్క్యుడిని వివాహ మాడాలని పట్టుబట్టింది. అప్పటికే అతడికి కాత్యాయనితో వివాహం కావటంతో పెద్దలకు ఏంచేయాలో అర్థంకాలేదు. గార్గి ఈ సమస్యకు సమాధానాన్ని వెతికింది. మైత్రేయిని కాత్యాయనికి పరిచయంచేసి ఆ ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేలా చేసింది.

కాత్యాయని, మైత్రేయి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అప్పుడు గార్గి అసలు విషయాన్ని కాత్యాయనికి చెప్పింది. కాత్యాయని కూడా మైత్రేయి కోరికను మన్నించి యాజ్ఞ వల్క్యుడితో వివాహాన్ని జరిపించింది. అలా యాజ్ఞ వల్క్యుడికి ఇద్దరు భార్యల య్యారు. రుషులంతా యాజ్ఞ వల్క్యుడి లోని విద్యా వైభవాన్ని, యోగ ప్రాభవాన్ని గుర్తించి మాఘశుద్ధ పూర్ణిమ నాడు యోగీంద్ర పట్టాభిషేకం చేశారు. అతను ఋషులకు తెలియజేసిన విషయాలే యోగశాస్త్రమని యోగ యాజ్ఞవల్క్య మనీ ప్రసిద్ధికెక్కాయి. యాజ్ఞవల్క్యుడు భార్యలకు తత్వమునుపదేశించి సన్యసిం చాడు. ఆయన పేర ఒక స్మృతి ఉంది.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

### మునుగోడులో ఉపన్యాసాలు తప్ప


# నిధుల మాటేది?

**ఎలాంటి హామీ ఇవ్వకుండా కెసిఆర్‌ను తిట్టే పని పెట్టారు**

**పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన చరిత్ర టిఆర్ఎస్‌కు లేదు**

**ప్రచారంలో బిజెపి నేతల తీరు దారుణం అన్న మంత్రి జగదీశ్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్2:** మునుగోడు ఉప ఎన్నికల్లో వందల ఉపన్యాసాలు ఇచ్చిన బీజేపీ నేతలు నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క హామీ అయినా ఇవ్వలేక పోయారని మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలను ఏమని ఓట్లు అడిగారో తెలుసా అని ప్రశ్నించారు. వందల ఉపన్యాసాల్లో మునుగోడు అభివృద్ధికి ఒక్క హామీ అయినా ఇచ్చారా అని నిలదీసారాఉ. కేసీఆర్‌ను బూతులు తిట్టడం, నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడటమే ప్రచారామా అని నిలదీశారు. మునుగోడు మండలం పలివెలలో బీజేపీ నాయకులు పాల్పడ్డ రాళ్ల దాడిపై జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.తెలంగాణలో 2014కు ముందు జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత అభివృద్ధిని పరిశీలించాలని మంత్రి సూచించారు. కేంద్రంలో, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని పోల్చి చెప్పాలి. గుజరాత్, మధ్యప్రదేశ్, యూపీలో జరిగిన అభివృద్ధిని తెలంగాణతో పోల్చి చెప్పాలి. కేసీఆర్ వైపు భారతదేశ ప్రజలు ఎందుకు చేస్తున్నారు. కేసీఆర్‌ను నిలువరించాలని బీజేపీ ఎందుకు కుట్రలు చేస్తుంది. తెలంగాణలో అభివృద్ధే జరగకపోతే యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కశ్మీర్ ప్రజలు ఎందుకు మాట్లాడుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలన్నారు. ఈ ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో ప్రజలకు తెలియదా అని అన్నారు. బీజేపీ చరిత్రనే దాడులు, దుర్మార్గులు, అది భయం గొలిపే పార్టీ. టీఆర్ఎస్ పార్టీ ఎవరి మీద దాడి చేయలేదు. బీజేపీ అగ్ర నాయకులు మనుషులను మాయం చేస్తున్నారు. దళితులను దుర్మార్గంగా హింసిస్తున్నారు. దళిత మహిళలపై అత్యాచారాలు చేస్తూ, సాక్షులను చంపేస్తున్నారు. అంత దుర్మార్గమైన పార్టీలో ఉండి ధర్మం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. నన్ను రానివ్వకుండా అడ్డుకున్నదే బీజేపీనే కదా? అని మంత్రి జగదీశ్ రెడ్డి నిలదీశారు. జనాలు లేక మీరు సభలను రద్దు చేసుకున్నారు. మీ సభలకు టీఆర్ఎస్ శ్రేణులు అడ్డుపడలేదు. మీ నాయకులే భయపడు తున్నారు. ఇప్పటికే బీజేపీలో వందల మంది మాయం అయిపోయారు. ఇది బీజేపీ నైజం. రాజ్యాంగ బద్ధసంస్థలను దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేసులతో ప్రతిపక్షాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. సానుభూతి పొందేందుకు మీరు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఎన్నికల్లో కూడా రాజకీయ ఘర్షణలు చోటు చేసుకోలేదు అని స్పష్టం చేశారు. ఒకచిన్న రాజకీయ కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. పోలీసులను టీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో కూడా వాడదని ఈటల రాజేందర్‌కు తెలుసు అని మంత్రి పేర్కొన్నారు. ఏ ఒక్కరోజు కూడా టీఆర్ఎస్ పార్టీ పోలీసులను వాడుకోలేదు. పోలీసులను రాజకీయాల్లో ఉపయోగించకూడదనేది కేసీఆర్ ఆలోచన. పోలీసుల ట్రాన్స్‌ఫర్స్ గురించి ఎవరైనా నాయకులు అడిగితే కూడా కేసీఆర్ తిరస్కరించే వారని మంత్రి గుర్తు చేశారు. ఓటమికి సాకులు వెతుక్కునే క్రమంలో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని ధ్వజమెత్తారు.




నియోజకవర్గాలకు నిధులు ఎక్కడా ఆగలేదు. ఒక వేళ నిధులు ఆగాయంటే.. దానికి కేంద్రమే కారణం. కేంద్రం తన వాటా ఇవ్వకపోవడం వల్లనే కొన్ని చోట్ల నిధులు ఆగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఠంచన్‌గా నిధులను మంజూరు చేస్తుంది. ఇలాంటిది బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉంటే చూపించాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రచారం ముగిసిన తర్వాత అక్కడ్నుంచి అందరూ వెళ్లిపోవాలని చెప్పింది ఎన్నికల సంఘమే కదా? ఏ ఒక్క రోజు కూడా మిమ్మల్ని ఎవరూ ఆపలేరు. గత మూడు నెలల నుంచి మునుగోడులో తిరుగుతున్నారు. ప్రజల నుంచి ఆదరణ లేదు బీజేపీకి. ఏ కారణం చేత ఇవాళ ఉప ఎన్నిక తెచ్చారు. తెలంగాణలో ప్రజలకు ఉన్న భద్రత మీరు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడైనా చూపించగలరా అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. మహిళలకు రక్షణగా ఉన్నాం. ఈవ్ టీజింగ్ లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ కరువైంది. రాష్ట్రంలో షీ టీమ్స్ అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి. తెలంగాణ ప్రజలకు విజ్ఞత, చైతన్యం ఉంది. పాలను, నీళ్లను వేరు చేసే శక్తి ఉంది. ధర్మం వైపు ఎవరున్నారు. అధర్మం వైపు ఎవరు ఉన్నారనేది ప్రజలకు తెలుసు అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నాయకుల ఇంట్లో పోలీసులు సోదాలు చేయలేదు. ఈడీ, ఐటీలు టీఆర్ఎస్ నాయకుల నివాసాల్లో దాడులు చేశాయి. కేంద్ర బలగాలతో ప్రజలను భయపెట్టిస్తున్నారు. నిన్న దాడులు జరిగిన సమయంలో పోలీసులు సంయమనం పాటించారు. రాజేందర్ పీఏనే టీఆర్ఎస్ శ్రేణులపై రాళ్ల దాడి చేశారు. అబద్దాలు ఎప్పుడు నిజం కావు. సత్యం ఆలస్యంగా వెలుగులోకి వస్తుంది. టీఆర్ఎస్ పార్టీ నూటికి నూరు శాతం భారీ విజయంతో గెలుస్తుంది. మేం శాంతియుతమైన పద్ధతుల్లోనే ముందుకు పోతున్నాం. ఎవరెన్ని దాడులకు పాల్పడినా తమ ఆత్మస్థైర్యం దెబ్బతినదు అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు.

# పార్టీని ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందే

**రాజస్థాన్ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం**

**గెహ్లాట్ తీరుపై మండిపడ్డ సచిన్ పైలట్**

**జైపూర్,నవంబర్2:** రాజస్థాన్ కాంగ్రెస్‌లో మళ్లీ ముసలం పుట్టింది. సీఎం అశోక్ గెహ్లాట్ తీరుపై సీనియర్ నేత సచిన్ పైలట్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గులాంనబీఆజాద్ లాగే పార్టీకి నమ్మకద్రోహం చేసేందుకు గెహ్లాట్ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో ఆజాద్‌ను పొగిడిన తరువాత ఏం జరిగిందో అందరికి తెలుసన్నారు. ప్రధాని మోదీని అశోక్ గెహ్లాట్ ఆకాశానికి ఎత్తడం.. దానికి బదులుగా ఆయన్ను మోదీ ప్రశంసల్లో ముంచెత్తడం చాలా ఆశ్చర్యకరమైన పరిణామమన్నారు. సెప్టెంబర్ 25న సీఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడంపై సీఎం అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ హైకమాండ్‌కు , సోనియాగాంధీకి క్షమాపణలు చెప్పారని అన్నారు. సీఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం క్రమశిక్షణారాహిత్యమే అవుతుందని కాంగ్రెస్ హైకమాండ్ కూడా ప్రకటించిదన్నారు. అశోక్ గెహ్లాట్ – మోదీ పరస్పర ప్రశంసలను కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మంగళవారం రాజస్థాన్ లోని బాంస్‌వాఢా జిల్లా మాన్‌గడ్ ధామ్ దగ్గర ద్ద భిల్ ఆదివాసీలు, ఇతర తెగల ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ వేదికపై రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్ , శివరాజ్ సింగ్ చౌహాన్, భూపేంద్ర పటేల్ ప్రధానితో వేదిక పంచుకున్నారు. మహాత్మా గాంధీ నడయాడిన దేశానికి, ప్రజాస్వామ్య మూలాలు బలంగా ఉన్న దేశానికి ప్రధాని కావడంతో మోదీ ఏ దేశం వెళ్లినా అమితమైన గౌరవం పొందుతున్నారని అశోక్ గెహ్లాట్ ప్రశంసించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం సజీవంగా ఉందని అన్నారు. రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, సచిన్‌పైలెట్‌ల మధ్య వైరం కొనసాగుతోంది. పార్టీని ధిక్కరిస్తూ తిరుగుబాటు ప్రకటించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని సచిన్ పైలెట్ వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లో అనిశ్చితికి ముగింపుపలకాల్సిందేనని స్పష్టం చేశారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా సచిన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పరిశీలకులు కె.సి.వేణుగోపాల్ రాజస్థాన్‌లో పరిస్థితులను పరిశీలిస్తున్నారని, ఇది క్రమశిక్షణా రాహిత్యమని, ముగ్గురు ఎమ్మెల్యేలకు నోటీసులిచ్చారని, చర్యలు తప్పవని అన్నారు. ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్‌లో ఎంత సీనియర్ అయినా రూల్స్



ఒకటేనని అన్నారు. రాజస్థాన్ పరిస్థితులపై కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే త్వరలో నిర్ణయం కచ్చితంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నానని అన్నారు.గతంలో గెహ్లాట్ మద్దతుదారులు చూపిన ధిక్కారానికి సోనియాగాంధీకి క్షమాపణలు చెప్పారని అన్నారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక బరిలో అధిష్టానం గెహ్లాట్‌ను ప్రకటించగా.. అందుకు ఆయన అంగీకరించినా.. రాజస్థాన్ ముఖ్యమంత్రి పదవి వీడేందుకు విముఖత వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభానికి గెహ్లాట్ వర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలే కారణమని ఆ పార్టీ కేంద్ర పరిశీలకుల బఅందం తేల్చడంతో సోనియాకు క్షమాపణలు చెప్పారు. 2020లో పైలట్ కూడా కొందరు ఎమ్మెల్యేలతో గెహ్లాట్ ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రకటించారు.



## నల్లా తిప్పితే లిక్కర్ వస్తోంది

**ఎక్కడ పడితే అక్కడ మద్యం ఏరులై పారుతోంది: షర్మిల**

**జగిత్యాల,నవంబర్2(ప్రజామంటలు):** నల్లా తిప్పితే మంచినీళ్లు కాదు లిక్కర్ వస్తోందని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పేర్కొన్నారు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. ఊరూరా బెల్ట షాపులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రజాప్రస్థానం యాత్ర జగిత్యాలలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మూడు పార్టీలు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయన్నారు. మతం పేరుతో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని.. వీళ్లా పార్టీల అధ్యక్షులు అంటూ మండిపడ్డారు. తెలంగాణలో అసలు కేటీఆర్ ఎవడని షర్మిల ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్‌కు స్థాయి ఎక్కడిదని నిలదీశారు. తనకు కేటీఆర్‌తో పోలికేంటని ప్రశ్నించారు. 'కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేరిందా? బీజేపీనే కేసీఆర్ తనకు ప్రత్యామ్నాయం అనుకుంటున్నాడు. రాజకీయాలంటే డబ్బులతో కొనడం అనుకుంటు న్నారని షర్మిల పేర్కొన్నారు.

## ఆదర్శన పాలన అందిస్తున్న కెసిఆర్

**కళ్యాణలక్ష్మిచెక్కుల పంపిణీలో తలసాని**

**హైదరాబాద్,నవంబర్2:** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలులో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తూ ప్రజలకు ఆదర్శ పాలనను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో 84 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆడపడుచుల పెండ్లికి ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం ఒక్క తెలంగాణ లో తప్ప దేశంలో ఎక్కడా ఇవ్వడం లేదన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పెన్షన్ లు, రైతులకు పంట పెట్టుబడుల కోసం ఆర్ధిక సహాయం వంటి అనేక కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, మహేశ్వరి, హేమలత, మాజీ కార్పొరేటర్లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ, ఆకుల రూప, ఉప్పల తరుణి, తహసీల్దార్లు శైలజ, విష్ణు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉత్తరకొరియా క్షిపణి ప్రయోగం

**క్షిపణుల ప్రయోగించినట్లు వెల్లడి**

**ఆందోళన వ్యక్తం చేసిన దక్షిణ కొరియా**

**న్యూఢిల్లీ,నవంబర్2:** నార్త్ కొరియా క్షిపణుల ప్రయోగం కొనసాగుతోంది. బుధవారం ఉత్తర కొరియా 10 క్షిపణులను ప్రయోగించింది. తూర్పు సముద్ర తీరం వైపు కిమ్ సైన్యం బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని సౌత్ కొరియా వెల్లడించింది. అమెరికా దక్షిణకొరియా సైన్యాలు సంయుక్త గగనతల విన్యాసాలు నిర్వహించడంతో..ఈ రెండు దేశాలను హెచ్చించేందుకే నార్త్ కొరియా ఈ ప్రయోగం చేపట్టినట్లు సౌత్ కొరియా ఆరోపించింది. ఉత్తరకొరియా ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణుల్లో కొన్ని దక్షిణ కొరియా సముద్ర జలాల్లో పడ్డాయి. నార్తర్న్ లిమిట్ లైన్‌కు సౌత్‌గా ఉన్న అంతర్జాతీయ జాలాల్లో క్షిపణి పడినట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. ఈ విషయాన్ని సౌత్ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ధృవీకరించారు. నార్త్ కొరియా క్షిపణులు ఇంత దగ్గరగా పడటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దక్షిణ కొరియా అలెర్ట్ ప్రకటించింది. బంకర్లలోకి ప్రజలు వెళ్లాలని సూచించింది. నార్త్ కొరియా చర్య కవ్వింపు చర్యగా సౌత్ కొరియా అభివర్ణించింది. ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగాలపై దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ జాతీయ భద్రత మండలి సమావేశానికి పిలుపునిచ్చారు. ఉత్తర కొరియా ప్రయోగాలను జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా కూడా తప్పుపట్టారు.

## పాఠశాలలను మూసివేయాలి

**ఢిల్లీ సర్కారుకు ఎన్‌సీపీసీఆర్ సూచన**

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో వాయు నాణ్యత పడిపోతున్నది. గాలి నాణ్యత మెరుగుపడే వరకు పాఠశాలలను మూసివేయాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరింది. పిల్లల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దేశ రాజధానిలో వాయు నాణ్యత మెరుగయ్యే వరకు పాఠశాలలను మూసివేసే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు ఎన్‌సీపీసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ డేటా ప్రకారం.. బుధవారం ఢిల్లీలో 'వెరీ పూర్' కేటగిరిలో నమోదైంది. గురువారం సైతం ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. గాలి నాణ్యత పడిపోతున్న నేపథ్యంలో శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నగరంలో కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి గోపాల్‌రాయ్ ఉద్యోగులు ఇండ్ల నుంచి పని చేయాలని సూచించారు. ప్రైవేటు వాహనాలను వినియోగించొద్దని కోరారు. ఢిల్లీలో చాలా ప్రాంతాల్లో బుధవారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 345గా రికార్డయ్యింది.

**నిర్మాణపనులపై ఢిల్లీలో నిషేధం**

**కార్మికులకు 5వేల చొప్పన ఆర్థిక సాయం**

ఢిల్లీలో చలికాలం తీవ్రరూపు దాలుస్తోంది. ఇప్పటికే పలు ఉపశమన చర్యలను చేపట్టిన కేజీవ్రాల్ సర్కార్ తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. నిర్మాణ పనులపై నిషేధం ఉన్నందున్న.. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు కార్మికులకు



సహాయం అందించాలంటూ కార్మిక మంత్రి మనీష్ సిసోడియాను ఆదేశించారు. కాలుష్య స్థాయి అధ్వాన్నంగా ఉండటంతో, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో అవసరమైన ప్రాజెక్టులు మినహా నిర్మాణ, కూల్చివేత కార్యకలాపాలపై నిషేధం విధించారు. దీని వల్ల పనులు లేక ఇంటి వద్దే ఉంటున్న కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలని కేజీవ్రాల్ నిర్ణయం తీసుకున్నారు. ప్రైవేట్ వాహనాలే ఢిల్లీలో కాలుష్యానికి కారణమవుతున్నాయని ఇప్పటికే ఆప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. వీలైనంత వరకు ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని సూచించింది.

## నీట మునిగిన చెన్నై నగరం

**తమిళనాడును ముంచెత్తిన భారీ వర్షాలు**

**చెన్నై,నవంబర్ 2:** ఈశాన్య రుతుపవనాల ఆగమనంతో తమిళనాడు వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై మహా నగరం సహా పలు జిల్లాల్లో గత మూడు రోజులుగా ఉరుములు, మెరుపులతోకూడిన భారీ వర్షం కురుస్తోంది. చెన్నై శివారులో కురిసిన వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలోకి వెళ్లిపోయాయి. ప్రధాన రహదారులన్నీ వర్షపు నీటితో నదులను తలపిస్తున్నాయి. పలు చోట్ల ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు రాత్రంతా చీకట్లోనే బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వచ్చింది. చెన్నైతో పాటు కాంచీపురం, తిరువళ్లూరు, చెంగల్పట్టు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. మరోవైపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో పాఠశాలలు, కళాశాలలకు ముందుగానే సెలవు ప్రకటించింది. ఉత్తర శ్రీలంక తీరం వెంబడి నైరుతి బంగాళా ఖాతంలో అల్పపీడన ద్రోణి ఏర్పడింది. ఈశాన్య రుతుపవనాల వర్షాల కారణంగా రానున్న ఐదు రోజుల పాటు తమిళనాడు, పుదుచ్చేరిలో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ కేంద్రం తెలిపింది.







## మునుగోడులో బిజెపి పప్పులు ఉడకవ్

**ప్రజలు అభివృద్ధిని,సంక్షేమాన్ని కోరుకుంటున్నారు**

**టిఆర్ఎస్‌తోనే సమస్యలు పరిష్కారం కాగలవని విశ్వసిస్తున్నారు**

**మునుగోడు ప్రచారంలో ప్రజల ఆకాంక్షలను గమనించా: ఎర్రబెల్లి**

**హైదరాబాద్,నవంబర్2:** మునుగోడు ప్రజలు అభివృద్దిని కోరుకుంటున్నారని, గతంలో ఎమ్మెల్యేగా చేసిన రాజగోపాల్ ఏనాడూ నియోజకవర్గంలో కన్నెత్తి చూడలేదన్న ఆరోపణలు ఉన్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తమ ప్రచారంలో ప్రజలు టిఆర్ఎస్ పట్ల సానుకూలతతో ఉన్నారని అన్నారు. అనేక సమస్యలను ప్రస్తావించిన ప్రజలు వాటి పరిష్కారం కోరుకున్నారని, అలాగే అవి టిఆర్ఎస్ మాత్రమే పరిష్కరించగలదన్న నమ్మకంతోనూ ఉన్నారని అన్నారు. తనప్రచారంలో ఎక్కడ చూసినా సిఎం కెసిఆర్ పట్ల ప్రజల్లో ఆరాధన భావం కనిపించిందని, పథకాలు వివరిస్తూ అందుతున్నాయా లేదా అని ఆరా తీసానని అన్నారు. ఈ ఉప ఎననికకు కారణమైన బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్పబోతు న్నారని మంత్రి అభిప్రయాపడ్డారు. తాను మునుగోడు విజయంపై పూర్తి విశ్వాసంతో ఉన్నానని బుధవారం ఆయన ఆర్ఎన్ఎ ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు. బీజేపీ అహంకారం కారణంగగా ఈ ఉప ఎన్నిక వచ్చి పడిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి బిజెపి అహంకారానికి మధ్య ఈ పోటీగా తాను



భావిస్తున్నానని అన్నారు. కేంద్రంలోని బీజేపీకి ప్రజలంటే లెక్కలేదని, వారి సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. మొన్నటికి మొన్న ధాన్యం కొనుగోళ్లకు ఎంతగగా యాగగీ చేసిందో తెలుసన్నారు. ప్రభుత్వాలను అస్థరపాలు చేసేందుకు వందల కోట్లు పెట్టి ఎమ్మెల్యేలను మాత్రం కొనే కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్ దెబ్బకు బీజేపీ దిమ్మ తిరిగిందని, కమలం నేతలు ముఖం చాటేసుకొన్నారని దుయ్యబట్టారు. బీజేపీ నేతలు డబుల్ ఇంజిన్ సర్కార్ అంటున్నారని.. కానీ, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఇప్పుడు తెలంగాణను ఆగంచేసేందుకు సిద్ధమైందని చెప్పారు. తెలంగాణ రాకపోతే రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, కల్యాణలక్ష్మి వచ్చేవా? కేసీఆర్ సీఎం కాకపోతే అవ్వలకు రూ.2వేల పింఛన్ వచ్చేదా అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీజేపీ సర్కారు సామాన్యులపై ధరల భారం మోపుతున్నదని మంత్రి ధ్వజమెత్తారు. గ్యాస్ ధరలు పెంచి వంటింట్లో మంట పెట్టిందని మండిపడ్డారు.

రూ.400 ఉన్న గ్యాస్‌బండ ధరను రూ.1,200 చేసిందని దుయ్యబట్టారు. రూ.18 వేల కాంట్రాక్ట్ ఇచ్చి రాజగోపాల్‌రెడ్డిని కొన్నదని ఎద్దేవాచేశారు. ఈ సమస్యలన్నింటినీ తాము ప్రజల ముందుంచామని అన్నారు. మునుగోడులో ఓడిపోతామని బీజేపీ వాళ్లు కూడా డిసైడ్ అయ్యారని అన్నారు. బీజేపీని గెలిపిస్తే మనదగ్గర కూడా ఆగం జేస్తరని హెచ్చరించారు. నా అంచనా ప్రకారం మునుగోడు ఉపఎన్నికలో బీజేపీకి మూడోస్థానమేనని పేర్కొన్నారు. రెండోస్థానాన్ని దక్కించుకోవడానికే బీజేపీ విశ్వప్రయత్నం చేస్తున్నదని, అయినా ఫలితం ఉండదన్నారు. దేశాన్ని అధోగతిపాలు చేస్తున్న బీజేపీ.. మునుగోడులో అద్భుతాలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉన్నదని చెప్పారు. ఉపఎన్నిక ఎందుకు వచ్చిందని ప్రజలందరూ ఆలోచిస్తున్నారు. ఒక వ్యక్తి స్వలాభం కోసం, ఒక పార్టీ రాజకీయ స్వార్థం కోసం ఉపఎన్నిక రావడం ప్రజలెవరికీ ఇష్టం లేదని, అందుకే రాజగోపాల్‌రెడ్డికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆర్థికంగా ఎదుగుతున్న రాష్ట్రాన్ని అడ్డుకొనేందుకు విఫలయత్నం చేస్తున్నదన్నారు. తెలంగాణ ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్న బీజేపీ.. మునుగోడులో మాత్రం అద్భుతాలు చేస్తామని చెప్పడాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. డబ్బుతో ఏదైనా చేయొచ్చనే భ్రమలో బతుకున్న రాజగోపాల్‌రెడ్డికి, బీజేపీకి మునుగోడు తీర్పుతో గుణపాఠం చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. బీజేపీ ఆటలు తెలంగాణలో సాగవని ఇప్పటికే రుజువై పోయింది. దేశమంతా ఎంతో ఆసక్తిగా చూస్తున్న మునుగోడు ఉపఎన్నిక తీర్పుతో తెలంగాణలో పాగా వేయాలని బీజేపీ ఆశలకు సమాధి కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఎర్రబెల్లి అన్నారు.

## ఈటెలపై దాడికి నిరసన

పలు చోట్ల బిజెపి నిరసన ప్రదర్శనలు

**హైదరాబాద్,నవంబర్2:** మునుగోడు నియోజకవర్గంలోని పలివెల గ్రామంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టీఆర్ఎస్ నాయకులు దాడి చేశారని నిరసిస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసనలకు దిగారు. ఎన్నికల ప్రచారంలో ఉన్నీటెలపై దాడి హేయమని ఖండించారు. టిఆర్ఎస్ గూండాల కావాలనే ఓటమి భయంతో దాడులకు తెగబడ్డారని అన్నారు. శంషాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో పెద్ద షాపూర్ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ తర్వాత ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ నాయకులపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బాచుపల్లి చౌరస్తాలో టీఆర్ఎస్ దిష్టిబొమ్మను కార్యకర్తలు దహనం చేశారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో ఈటెల రాజేందర్ తో పాటు బీజేపీ నాయకులు,
కార్యకర్తలపై దాడులు చేశారని ఆరోపించారు. తమ పార్టీ నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్ చౌక్ లో బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈటెల కాన్వాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ.. అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. మునుగోడు మండలం పలివెలలో ప్రచారానికి వెళ్లిన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాన్వాయ్ పై మంగళవారం మధ్యాహ్నం టీఆర్ఎస్‌కార్యకర్తలు రాళ్లు, కట్టెలతో దాడికి ప్రయత్నించారు. ఈ ఘటనలో ఆయన గన్ మన్, పీఆర్వోతోపాటు పలువురు అనుచరులు తీవ్రంగా గాయపడ్డారు. బీజేపీ ఎన్నికల ప్రచార రథంతోపాటు కాన్వాయ్ లోని ఆరు వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి.

## ఉత్కంఠభరిత పోరులో టీమిండియా విజయం

**టాస్ ఓడి 184 పరుగుల భారీ స్కోర్ చేసిన రోహిత్ సేన**

**వర్షంతో మలుపు తిరిగిన మ్యాచ్‌లో వరించిన గెలుపు**

**బంగ్లాకు 16 ఓవర్లలో 151 పరుగుల లక్ష్యం**

**చివరి వరకు పోరాడి ఓడిన బంగ్లా బ్యాటర్లు**

**ఆడిలైడ్,నవంబర్2:** టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా బంగ్లాదేశ్ తో జరిగిన ఉత్కంఠ పోరులో 5 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 184 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో దూకుడు ప్రదర్శించిన బంగ్లా విజయం ఖాయం అన్న రీతిలో ఆడింది. అయితే వర్షంకారణంగా కొద్ది సేపు మ్యాచ్‌ను నిలిపివేశారు. తరవాత డక్‌వర్త్ లూయిస్ ప్రకారం మ్యాచ్‌ను 16 ఓవర్లకు కుదించి 151 పరుగులను లక్ష్యంగా నిర్దేశించారు. అయితే చివరి వరకు పోరాడిన బంగ్లాదేశ్ 145 స్కోరుకు మాత్రమే పరిమితమైంది. ఈ విజయంతో టీమిండియా సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకుని పాయింట్ల పట్టికలో ఆరుతో ముందు నిలిచింది. అయితే మొత్తం మ్యాచ్‌ని వర్షం మలుపుతిప్పింది. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాకు లిటన్ దాస్ (60), షాంటో (21) అదిరిపోయే అరంభాన్ని ఇచ్చారు. దొరికిన బంతిని దొరికినట్టుగా బౌండరీకి తరలించారు. ఏడు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా ఆ జట్టు 66 పరుగులు చేసింది. ఓ క్రమంలో ఈజీగానే బంగ్లా టార్గెట్ ను ఫినిష్ చేస్తుందని అనిపించింది. అయితే వర్షం తరువాత మ్యాచ్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. వర్షం తరువాత బంగ్లా టార్గెట్ 9 ఓవర్లలో 85 పరుగులు నిర్దేశించినా ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఫోర్లు, సిక్సర్లతో టీమిండాయను కలవర పెట్టింది. అయితే ఛేదనలో ఆ జట్టు తొందరగానే ఓపెనర్లిద్దరిని కోల్పోయింది. లిటన్ దాస్ (60) రనౌట్ కాగా షాంటో (21) షమీ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. కాసేపటికే అసిఫ్ (3), షకిబ్ (13), యాసిర్



(1) , మొసాడెక్ (6) వెంటవెంటనే వెనుదిరిగారు. దీంతో మ్యాచ్ టీమిండియా చేతిలోకి వచ్చేసింది. మ్యాచ్‌లో నరాలు తెగే ఉత్కంఠ నడుమ టీమిండియా విజయం సాధించింది. బంగ్లాదేశ్ జట్టు 16 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. చివరి దాకా నువ్వానేనా అనేంత ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో 5 పరుగుల తేడాతో టీమిండియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది.

ఈ గెలుపుతో టీమిండియాకు సెమీస్ అవకాశాలు మరింత చేరువయ్యాయి. బంగ్లాదేశ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఓపెనర్లు లిట్టన్ దాస్, షంటో శుభారంభం ఇచ్చారు. బంగ్లాదేశ్ జట్టు చివరి బంతి వరకూ పోరాడిన తీరు అభినందనీయమని చెప్పక తప్పదు. టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచి అదరగొట్టగా, టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్ వరుస వైఫల్యాల తర్వాత ఫామ్‌లోకొచ్చి హాఫ్ సెంచరీతో రాణించాడు. సూర్యకుమార్ యాదవ్ 30 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అదరగొట్టి టీమిండియాను విజయ తీరాలకు చేర్చిన విరాట్ కోహ్లీ బంగ్లాదేశ్‌తో జరుగుతున్న ఈ కీలక మ్యాచ్‌లో కూడా అద్భుత ఆటతీరును కనబర్చాడు. 64 పరుగులతో నాటౌట్‌గా నిలిచి హాఫ్ సెంచరీతో రాణించడమే కాకుండా అప్పటివరకూ ఉన్న టీ20 వరల్డ్ కప్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు.

## టీ ట్వంటీలో కోహ్లీ మరో రికార్డు

**అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా గుర్తింపు**

**జయవర్ధనే రికార్డును అధిగమించి ఫస్ట్ ప్లేస్‌కు చేరిక**

**ఆడిలైడ్,నవంబర్2:** టీ20 వరల్డ్ కప్‌లో ఇన్నాళ్లూ అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా శ్రీలంక క్రికెటర్ మహేలా జయవర్ధనే పేరు మీద రికార్డు ఉండేది. జయవర్ధనే 1016 చేసి ఈ రికార్డు సాధించాడు. తాజాగా.. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుత ఇన్నింగ్స్ ఆడటంతో 1017 పరుగులతో జయవర్ధనే రికార్డును కోహ్లీ తిరగరాశాడు. కోహ్లీ 1017, జయవర్ధనే 1016, క్రిస్ గేల్ 965, రోహిత్ శర్మ 921, దిల్షాన్ 897 పరుగులతో ఈ రికార్డు సాధించిన జాబితాలో నిలిచారు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ లో విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. అద్భుతమైన ఆట తీరుతో ఎన్నో రికార్డులను నెలకొల్పిన కోహ్లీ... తాజాగా బంగ్లాదేశ్ పై జరిగిన మ్యాచ్ లో మరో రికార్డ్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈమ్యాచ్ లో కోహ్లీ తన వ్యక్తిగత స్కోర్ 16 వద్ద... ఐసీసీ టీ20 వరల్డ్ కప్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డ్ సృష్టించాడు. అంతకుముందు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ శ్రీలంక క్రికెటర్ మహేళ జయవర్దనే (1016) పేరిట ఉండేది. ప్రస్తుతం ఆ రికార్డ్ ను కోహ్లీ అధిగమించాడు. 2014 టీ20 వరల్డ్ కప్ లో 319 పరుగులు సాధించి కోహ్లీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అదేవిధంగా 2016 టీ20 వరల్డ్ కప్ లో 273 పరుగులు చేసి రెండో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇవాళ బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో కోహ్లీ 62 పరుగులు సాధించి భారత్ కు భారీ స్కోర్ ను అందించాడు. ఈ వరల్డ్ కప్ ప్రారంభ మ్యాచ్ లో పాకిస్తాన్‌తో భారత్ తలపడగా... విరాట్ 82 పరుగుల వీరోచిత బ్యాటింగ్ తో థ్రిల్లింగ్ విక్టరీ వరించింది. తర్వాత నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లోనూ కోహ్లీ 62 రన్స్ చేశాడు.

## శ్రీ పౌలస్తేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ఆధ్వర్యంలో పోలాస గ్రామంలో గల స్థానిక శ్రీ పౌలస్తేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక మాసం పురస్కరించుకోని బుధవారం ఉదయం వేళలో ఆలయంలో కౌన్సిల్



సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఉసిరికాయ చెట్టు కింద వత్తులు వెలిగించి ఆలయ అర్చకులు వేద పండితులకు కుస్మాండా దీప దానం చేయడం జరిగింది. ఛైర్ పర్సన్ మాట్లాడుతూ.... కుల మత బేధాలు లేకుండా ముస్లిం సభ్యులతో కలిసి వన భోజనం చేయడం మత సామరస్యాలకు మా జగిత్యాల జిల్లా ప్రతీక అని ఆమె తెలిపారు. కార్తీక మాసం విశిష్టతను ఆమె తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మరియు కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణానికి చెందిన సిరిసిల్ల చంద్రశేఖర్ శర్మ సంవత్సరీకం సందర్భంగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. చంద్రశేఖర్ శర్మతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని సిరిసిల్ల రామశర్మ, రాజేంద్ర శర్మ, భాస్కర్ శర్మ, పార్థ శర్మను పరామర్శించారు. జీవన్ రెడ్డి వెంట మాజీ కౌన్సిలర్ రేపల్లె హరికృష్ణ ఉన్నారు.

### శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర

## దేవాలయం హుండీ లెక్కింపు

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని మార్కెట్ లో ఉన్న శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు



నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిషనల్ ఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్ పర్యవేక్షణలో మరియు ఆలయ ఈ.ఓ. పి. వేణుగోపాల్ సమక్షంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ. 2,24,414 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ.ఓ. పి. వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీలు, బాశెట్టి లవకుమార్, గౌరిశెట్టి రాజు, ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, భార్గవ్ శర్మఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఎన్సిడి మందుల కిట్టు పంపిణీ చేసిన ఎంపీపీ మేకల స్వప్న. పాల్గొన్న వైస్ ఎంపీపీ తంగడ నగేష్, ఎంపీటీసీల పురం అధ్యక్షుడు కదారి రాజు, ప్రభుత్వ డాక్టర్, సిహెచ్ఓ స్టాఫ్ నర్స్ తదితరులు



జనగామ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో డివైడర్ వర్క్ పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ జె. రజిత. పాల్గొన్న ఇ.ఇ. చంద్రమౌళి, ఎం.ఎ. ఈ. మహిపాల్.

## రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించని కారణంగా స్వయం ఉపాధి కోసం రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం సమగ్రమైన విధానంతో రవాణారంగ కార్మికుల




సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆర్థికంగా వారిని ఆదుకోవాలని, అర్హులైన రవాణా రంగ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని తెలంగాణ ప్రైవేట్ అండ్ పబ్లిక్ సెక్టార్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఎ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ.ఎఫ్ – సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని పూసల భవనంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా ప్రథమ మహా సభ సిఐటియు జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మాహాసభకు ముందు సంగం జెండాను బొట్ల శ్రీనివాస్ ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు.మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ,దేశాభివృద్ధిలో కీలకమైన రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించే స్థితిలో లేవన్నారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులు,ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నుండి అప్పులు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసి రవాణా రంగంలో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకోవడంకోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, పని భద్రత,సరియైన పని గంటలు కల్పించి వారిని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిఐటియ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు జిల్లా ఉపాధ్యక్షులు సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి కోడపాక యాకయ్య, పొదల నాగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, భావన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందం, అన్నెబోయిన రాజు, గోపగోని రవి, బూడిద ప్రశాంత్, పుట్ట మొగిలి, మచ్చ వెంకటేష్, పల్లెర్ల శంకర్ ఎండి మైబెల్లి, గుంటుపల్లి బాలు, యాతం సమ్మయ్య, పులి కుమార్, గంగరబోయిన మల్లేష్, రాజ్ దూసరి నాగరాజ్ శివరాత్రి రాజు ఎల్ల స్వామి సోమన్న, జుట్టు వెంకటస్వామి కంతి అంజయ్య, చిర్ర శ్రీనివాస్ ఆత్కూరి ఎల్లయ్య ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కూర రఘు రెడ్డి

- **రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు**
- **ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిందితుడు రఘు దిష్టిబొమ్మ దహనం**

**గొల్లపల్లి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలం లోని రేవులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కూర రఘు రెడ్డిని కఠినంగా శిక్షించాలని. గొల్లపల్లి మండల కేంద్రంలోని ధర్మారం, జగిత్యాల రహదారిపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిందితుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం చేయడం దురదృష్టకరమని. భారతదేశంలో ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం రాజ్యాంగపరమైన రక్షణ అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన అందించిన రాజ్యాంగాన్ని చదివి వాస్తవిక విషయాలను తెలుసుకోవాలని. నిందితుడి చేత బహిరంగ క్షమాపణ చెప్పించి 48 గంటల్లో ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం ధ్వంసం చేసిన ప్రదేశంలోనే నూతన అంబేద్కర్ విగ్రహాన్ని పున ప్రతిష్టించాలని లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, బోధి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లి రాజన్న, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి దీకొండ మహేందర్, ప్రజాసంఘాల



జేఏసీ జిల్లా అధ్యక్షుడు భోనగిరి మల్లారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన లక్ష్మణ్, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గంగాధర నరేష్, మండల అధ్యక్షుడు ముల్కల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చెవుల మద్ది రమేష్, ఒరుగంటి శేఖర్, మద్దరి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ కోరుట్ల పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో

## తెరాస పార్టీ దిష్టి బొమ్మ దహనం

**కోరుట్ల బీజేపీ నవంబర్ 02 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో తెరాస పార్టీ దిష్టి బొమ్మ దహనం ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్ మండల అధ్యక్షులు పంచరి విజయ్ లు మాట్లాడుతూ.... నిన్న మునుగోడు మండలం పలివెల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజరాబాద్ ఏమ్మెల్యే శ్రీ ఈటెల రాజేందర్ కాన్వాయ్ మీద కొందరు తెరాస పార్టీ గుండాలు అతి కిరాతకంగా కర్రలతో, రాళ్ళతో దాడి చేయడాన్ని కోరుట్ల భారతీయ జనతా పార్టీ తీవ్రంగ్గా కండిస్తుంది. ప్రజాసామ్య బద్ధంగా ప్రజల ఓట్లతో ఎన్నుకోబడ్డ ఒక శాసన సభ్యుని పైన దాడి చేయడం ప్రజా సామ్యాన్ని కూని చేయడమే అని మునుగోడు ఎన్నికలో ఓడిపోతామనే అక్కసుతోనే బీజేపీ నేతలపై దాడులకు తెగపాతున్నారనీ రానున్న రోజుల్లో మిమ్మల్ని తరిమి తరిమి కొడతామణి ఇంతకు పదింతలుగా మీకు ఉంటదని ఈ సందర్భంగా తెరాస నాయకులకు ఇదే మా హెచ్చరిక అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు రాచామడుగు శ్రీనివాస్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబళ్ల సుదర్శన్, మొలుమూరి రాజ్ మురళి, పోతుగంటి శ్రీనివాస్ బింగి వెంకటేష్, గిన్నెల అశోక్, సోరుపాక రమేష్, ఆకుల రంజిత్, తుక్క రెడ్డి, ఎస్కే వాజీద్, ఎంఎ అక్మాల్, వద్లకొండ శ్రీనివాస్, గుద్దేటి




రాజేందర్, కలాల సాయి చందు, ఎర్ర రాజేందర్, దుర్గప్రసాద్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాదిగే మహేష్, చెట్లపెల్లి సాగర్, సంకు నరేందర్, పత్తి సురేష్, గంట రమేష్, ముకేశ్, కంటం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి రాజు దమ్మ సంతోష్,మర్రిపెల్లి నవీన్, ఓటారికారి నవీన్, కంటం రమణ, లవన్ కుమార్, నరేష్ కుమార్, రాకేష్, జెలందర్, రాజేష్, లక్ష్మణ్ మొదలగు బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మతతత్వ బీజేపీని ఓడించాలంటే కమ్యూనిస్టులే కీలకం

- **మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** ప్రస్తుతం దేశంలో మతతత్వ బీజేపీని ఓడించాలంటే కమ్యూనిస్టులే కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనగామ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, జిల్లా కార్యదర్శి సి. హెచ్. రాజారెడ్డి అన్నారు. బుధవారం జనగామ గబ్బేట గోపాలరెడ్డి భవనంలో సీపీఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సొప్పరి సోమయ్య అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలపై జి.ఎస్.టి. తో అధిక భారం మోపారని, ఆర్థికంగా దివాళా తీయిస్తున్నారని, కార్మికుల శ్రమ దోపిడీకి పెట్టుబడుదారులకు అవకాశం కల్పిస్తూ, చట్టాలు చేస్తున్నారని ఆరోపించారు.మరోవైపు దేశంలో ప్రజల ఆస్తి దేశ సంపద, శత కోటీశ్వర్లకు ఉదారంగా ధారపోస్తున్న మోడి పాలనలో 100 లక్షల కోట్ల అప్పు చేసి కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోసిపెట్టి దేశాన్ని దివాళా తీయించడమే ఘనకీర్తిగా బిజెపి చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. దేశములో ప్రజలను రక్షించడానికి, మతోన్మాద బీజేపీ ప్రజావ్యతిరేక చర్యలు అడ్డుకోని భారత రాజ్యాంగ పరిరక్షణ, జరగాలంటే కమ్యూనిస్టు పార్టీ విస్తరించేందుకు, ప్రతి కార్యకర్త దేశభక్తి సైనికుడిగా పనిచేసి, యువ కమ్యూనిస్టులను, మహిళలను ఉద్యమంలోకి తీసుక రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్,కావటి




యాదగిరి, రావుల సదానందం, పాతూరి ప్రశాంత్, బంటు పాండు, గుంటి కుమారస్వామి, ఎంద్ర వైకుంఠం, మోతే శ్రీశైలం, భానాల వెంకన్న, సుదర్శనం, పద్మ, కొంపెల్లి విజయ,తిప్పారపు తులసి, ఎం.డి జమీలా, శశిరేఖ, సఖి, అంజయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి,

## మరొకరికి తీవ్ర గాయాలు

**ఎల్కతుర్తి నవంబర్ 02 (ప్రజామంటలు):** మండల పరిధిలో వల్లభాపూర్ గ్రామ శివారులో ఎస్.ఆర్. ఆర్. కళాశాల వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి వివరాల్లోకి వెళ్తే స్థానికుల సమాచారం మేరకు హనుమకొండ కు వెళ్తున్న ద్విచక్ర వాహనంకు కుక్క అడ్డం రావడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న డీసీఎం ను ఢీకొట్టడంతో వెంకటరమణా అనే వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు మృతి చెందిన వ్యక్తి కరీంనగర్ జిల్లా రామడుగు మండలం రామచంద్రపురం గ్రామం వద్ద ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు అని తెలిపారు.



పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ కి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్.ఐ. పరమేష్ తెలిపారు.

## తడి చెత్త పొడి చెత్త, సేంద్రీయ ఎరువు తయారీ పై అవగాహన

**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** జనగామ సి.ఆర్.సి గడి బజారులో తడి చెత్త పొడి చెత్త, సేంద్రీయ ఎరువు తయారీ పై అవగాహన సమావేశం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని, ఆకుపచ్చ రంగు డబ్బాలో



కూరగాయల వ్యర్థాలు, మిగిలిన ఆహార పదార్థాలు మట్టిలో కరిగిపోయే వ్యర్థాలు ఏవైన ఇందులో వేయాలని, నీలం రంగు డబ్బాలో ప్లాస్టిక్ వస్తువులు సీస పెంకులు ప్లాస్టిక్ కవర్స్ ఇనుముకు సంబంధించిన వస్తువులు ఈ డబ్బాలో వేసి మునిసిపల్ నుండి వచ్చిన ట్రాక్టర్ లో ఈ చేత్తను వేయాలని కమిషనర్ జె. రజిత కోరారు. పొడి చెత్తను మల్లి రిసైకిల్ చేయవచ్చునని చెప్పారు. నేటి ఆధునిక యుగంలో రసాయన ఎరువులతో పండించిన కూరగాయలు తినడం వలన ఆయు ప్రమాణాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. ఈ తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారి ఇంటి పరిసరాలలో తయారు చేసుకొవాలని, అందరు ఆచరణలో పెట్టాలని, ఎక్కువ మోతాదులో తయారు చేస్తే మునిసిపల్ కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి. మెప్మా, టి.యం.సి. మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో పత్తి గరిష్టం

**జాఫర్ ఘడ్ నవంబర్ 02 (ప్రజామంటలు):** వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు గరిష్టంగా పత్తి రాగా అందులో జాఫర్ ఘడ్ మండలం లోని తమ్మడపల్లి ఐ



గ్రామానికి చెందిన ఆర్. జ్యోతి తీసుకువచ్చిన క్వి 1-20 కేజీల పత్తిని ఐశ్వర్య ట్రేడర్స్ కొనుగోలు చేయగా గరిష్టంగా ధర 8370 రూపాయలు అత్యదిక ధర పలికిందని మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజుఒక ప్రకటనలో తెలియజేశారు. ఇది వరంగల్ మార్కెట్లో నేటి పత్తి ధర 7900 అత్యధికంగా ఉండడం దానికి గాను వరంగల్ మార్కెట్లో ఉన్న రేటు కంటే ఘనపూర్ మార్కెట్లో అత్యధికంగా ధర పలకడం చాలా శుభ దాయకమని, రైతులు అందరూ మార్కెట్ యార్డ్ కు వచ్చి అత్యధిక ధర పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, రైతులు, దాడువాయిలు, పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ పై దాడి అప్రజాస్వామ్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్

**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** మునుగోడు నియోజకవర్గం పలివెల గ్రామంలో ఈటల రాజేందర్ పై టిఆర్ఎస్ దాడి ప్రజాస్వామ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడుతూ మునుగోడు లో టిఆర్ఎస్ ఓడిపోతుందనే



భయంతో బిజెపి నాయకులపై దాడి చేయడం శోచనీయమని, ప్రజాస్వామ్యబద్ధంగా సమావేశం పెట్టుకుంటే సమావేశంపై టిఆర్ఎస్ వారు విచక్షణారహితంగా దాడి చేశారని, ఈ ఘటన అందరు ఖండించాలని అన్నారు. జరిగే ఎన్నికల్లో తప్పకుండా బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని, టిఆర్ఎస్ ఓర్వలేక దాడులు చేస్తున్నారని, అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పవన్ శర్మ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు శానబోయిన మైపాల్, కోట వినోద్, దేవరాయ ఎల్లయ్య, ఈర్ల నవీన్, ముక్క స్వామి, మధు, జగదీష్, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, సందీప్, రవి, నటరాజ్ పాల్గొన్నారు.

### శివాలయంలో ప్రత్యేక పూజలు

# చేసిన జడ్పీ చైర్పర్సన్

**కథలాపూర్ నవంబర్ 02 (ప్రజామంటలు):** మండలం లోని అంబర్ పెట్ గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మార్క్ ఫేడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి . వారి వెంట జెడ్పీటీసీ నాగం భూమయ్య ఎంపీపీ రేవతి గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు పాక్స్ చైర్మన్ దేవరజం, పార్టీ అధ్యక్షుడు గంగ ప్రసాద్, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు చిటి విద్య సాగర్ రావు, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ గంగరాజాం తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బోయిగూడలో సీఎం దిష్టిబొమ్మ దహనం

### ఈటల కాన్వాయ్ పై దాడి సిగ్గుచేటు

**సికింద్రాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** మునుగోడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కాన్వాయ్ పై అకారణంగా టీ.ఆర్.ఎస్ మూకలు దాడికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ



బుధవారం బన్సీలాల్ పేట బీజేపీ నాయకులు బోయిగూడ ఎక్స్ రోడ్డు వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని, మునుగోడు లో ఓడిపోతామన్న ఫ్రస్టేషన్ లో టీఆర్ఎస్ నాయకులు దాడులు పాల్పడమని కార్యకర్తలను ఉసిగొల్పడం సిగ్గుచేటని బీజేపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ కె.హరినాథ్, డివిజన్ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్, నాయకులు శివరామకృష్ణ, సురేశ్, కుర్మ శంకర్, అమర్ నాథ్, బి.లక్ష్మన్, నాగరాజు, స్పందన, రమేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వాజేడు మండలం గ్రామాల్లో

# సారధి కళాకారుల ప్రదర్శన

### విషజ్వరాలు, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై అవగాహన

**వాజేడు నవంబర్ 02 (ప్రజామంటలు):** కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి గోల్కొండ బుచ్చన్న



బృందం చేత వాజేడు మండలంలోని ఏడుజర్లపల్లి, కొత్తూరు గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కళాప్రదర్శన ఇచ్చారు. ఎప్పటికప్పుడు ఇండ్లు , పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ,ఈగలు దోమల బారిన పడకుండా డెంగ్యూ మలేరియా చికెన్ గునియా లాంటి విష జ్వరాలతో దవాఖాన పాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలనీ ప్రభుత్వ పథకాలపై సమీప అధికారుల వద్ద సమాచారం తీసుకుని అర్హులైన వారందరూ పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు ,గ్రామస్తులుమరియు కళాకారులు గోల్కొండ బుచ్చన్న, దార దేవేందర్, కనకం రాజేందర్ ,అడ్డూరి శ్రీనివాస్ ,రామంచే సురేష్ ,వాంకుడోత్ రమేష్ ,ఓరుగంటి మధు ,బోడ పరమేష్ , కామెర దీపక్, జడల హరిత, పుట్ట జానకి, మైదం జ్యోత్స్నలు పాల్గొన్నారు.

### బోయిగూడ వెటర్నరీ ఆసుపత్రి

# వైద్యాధికారిగా డా. అయోధ్య

**సికింద్రాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** బోయిగూడ ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రి వైద్యాధికారిగా డా. అయోధ్య నియమితులయ్యారు. ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డాక్టర్ నాగరాజు జగిత్యాల జిల్లా కోరుట్ల పీవీ నరసింహారావు యూనివర్శిటీ వెటర్నరీ కాలేజీకి బదిలీ అయ్యారు. అక్కడి నుంచి బదిలీపై డా. అయోధ్య ఇక్కడ వైద్యాధికారిగా వచ్చారు. ఈ సందర్భంగా డా. అయోధ్య మాట్లాడుతూ.... ప్రస్తుత శీతాకాలంలో పెట్ డాగ్స్, పెట్ క్యాట్స్ పట్ల యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అయితే సమీపంలో వైద్యశాలకు తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.



## గోమయంతో దీపాలు

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో మహిళలు ఈనెల 7న నిర్వహించే కార్తీక పౌర్ణమి నాడు భక్తులు దీపాలు వెలిగించుట గాను పరిశుభ్రమైన గోమయంతో దీపాలు తయారు చేయడానికి విద్యానగర్ లోని మహిళలు శ్రీకారం చుట్టారు. పవిత్రమైన గోమాయమైన దీపాలను వెలిగించడానికి తయారుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గోమయమైన దీపాలను వెలిగించి పునీతులు కావాలని నిర్వాహకులు తెలిపారు.



# జగిత్యాల జిల్లాలో 9000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకై శిక్షణ

**గొల్లపల్లి సెప్టెంబర్ 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం అబ్బాపురం గ్రామంలో లోహియా ఎడిబుల్ ఆయిల్స్(గోల్డ్ డ్రాప్ట్ ఆయిల్ కంపెనీ)వారు55ఎకరాల విస్తీర్ణంలో స్థాపించిన నర్సరీలో ఆయిల్ ఫామ్ మొక్కల సాగు చేపట్టడం జగిత్యాల జిల్లాలో 2022-23 సంవత్సరం లో 9000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టుటకు ప్రభుత్వం ద్వారా ఆదేశాలు బుధవారం రోజున అబ్బాపూర్ గ్రామంలో ని నర్సరీలో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో








ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు జిల్లా కలెక్టర్ జగిత్యాల ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు ఆదేశాలు జారి చేస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం. అధికారులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి మార్చి నెలలో 5,35,000 నారును (మొలకలను) మలేషియా ఇండోనేషియా దేశాల నుండీ దిగుమతి చేసుకుని నర్సరిలో పెంచడం ఈ మొక్కలు దాదాపు 12 నెలలు నర్సరీలో అనుభజ్ఞులైన అధికారుల పర్యవేక్షణ లో పెంచిన తరువాత రైతుల భూముల్లో నాటుకోవడానికి అనుకూలంగా ఉండును. ఇట్టి నర్సరీలో ని ఆయిల్ ఫామ్ మొక్కలు 2023 సంవత్సరం ఫిబ్రవరి మార్చి నెలలో 12 నెలలు పూర్తిచేస్కోవడం వలన రైతులకు సరఫరా చేయబడును. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల తరువాత ఎకరానికి 10 -12 టన్నుల దిగుబడి వచ్చును. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ ఫామ్ గెల ధర రూ. 13000, ఈ లెక్కన సంవత్సరనికి రూ.1,30,000 ఆదాయం వచ్చును. ఖర్చులు పోను ఒక ఎకరానికి రూ.1,00,000 పొందవచ్చు. నాటే సాగు విధానం 9ఐ9 మీ దూరంగా త్రికోణా ఆకార పద్దతిలో మొక్కలు నాటుకోవడం వలన ఒక ఎకరానికి 57 మొక్కలు వచ్చును. ఉద్యాన శాఖ ద్వారా90% 57మొక్కలకు గాను రూ.1140 డీహెచ్ఎస్ఓ జగిత్యాల పేరుమీద జాతీయ గుర్తింపు పొందిన బ్యాంక్ లో డీడీ తీసి దరఖాస్తు తో జత చేసి సంబంధిత అధికారికి లేదా ఉద్యాన శాఖ కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుంది. ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరంలో సాగు చేపట్టు రైతులు మొక్కలపై రాయితితోపాటు నాలుగు సంవత్సరాలు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును రైతుల ఖాతాలో జమచేయబడును. ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు రాయితీ సదుపాయం కల్పించబడును.

ఒక ఏకరనికి రాయితీ వివరాలు:

1 ఆయిల్ ఫామ్ మొక్కలు 9650 రాయితీ

2 మొదటి సం తోట నిర్వహణంఅంతర పంటల సాగు కొరకు 2100 ం2100 - 4200.

3 రెండో సం 2100 ం 2100 - 4200

4 మూడో సం. 2100ం2100- 4200


5 నాలుగో సం. 2109 ం 2100 - 4200

మొత్తం - 26450 00

2022-23 సం రానికి గానూ 9000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం చేపట్టుటకు రైతులను ఎంపీక చేయడం జరుగుతుంది. ఇప్పటివరకు జిల్లాలో 2400 ఎకరాలకు ధరఖాస్తులు డీడీ లు తీసుకోవడం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణతను త్వరితగతిన పూర్తిచేయుటకు గాను వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ)సహాయంతో రైతుల ఎంపిక ప్రక్రియను మరియు దరఖాస్తుతో పాటు రాయితీ సొమ్మును డీడీ రూపంలో వసూలు చేసి15 రోజుల వ్యవధిలో జిల్లా వ్యవసాయ/జిల్లా ఉద్యాన అధికారి కార్యాలయంనకు సమర్పించా వలసిందిగా ఆదేశాలు జారీ చేయనైనది.ప్రతి ఒక వ్యవసాయ విస్తరణ అధికారికి 75 ఎకరాల లక్ష్యం ను కేటాయిస్తూ రైతుల ఎంపిక చేసి దరఖాస్తు తో పాటు నాన్ సబ్సిడీ డీడీ కార్యాలయంలో సమర్పించవలసిందిగా తెలియ జేయనైనది. ఆయిల్ ఫామ్ సాగు చేయు రైతులందరికీ సూక్ష్మ సేద్య పథకం నియమ నిబంధనల ప్రకారం రాయితీ పై బిందు సేద్య పరికరాలు సరఫరా చేయబడును. ఏపీసీ సూచనలప్రకారం 2022-23 సం. రానికి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన అనంతరం ఏఈఓ లు ఉద్యాన అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శన చేసి మొక్కలను డ్రిప్ పరికరాల స్థాపన ను ధృవీకరణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్ వ్యావసాయ శాఖ జిల్లా అధికారి సురేష్ ఆయిల్ ఫామ్ శాస్త్రవేత్త రంగ నాయకులు సహాయవ్యావసాయ సంచాలకులు తహశీల్దార్ మధు ఎంపీడీఓ నవీన్ కుమార్ ఉద్యాన వ్యవసాయ అధికారులు మండల ఏఈఓ లు లోహియా కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్స్ శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**కథలాపూర్ నవంబర్ 02 (ప్రజామంటల):** మండలంలో అంబారిపెట్, తుర్తీ, తాండ్రియాల్, గంబిర్ పూర్, బొమ్మెన గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... రైతుల శ్రేయస్సు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు పెట్టుబడి సహాయంగా రైతు బంధు పథకం ద్వారా వారి ఖాతాలో నగదు జమ చేసిందని, గత ప్రభుత్వాల వల్ల రైతాంగం చాలా నష్టపోయిందని మరి మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతే రాజుగా చూడాలని వారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి పెట్టుబడి సహాయం కింద రైతుబంధు మరియు రైతు బీమా రైతులకు ఉచిత 24 గంటల కరెంటు మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకవచ్చిందని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లు మరియు పాక్స్ సెంటర్లలో ధాన్యాన్ని అమ్మాలని గ్రేడు ఏ రకం ధాన్యానికి 2060 రూపాయల మద్దతు ధర ఇస్తుందని, సాధారణ రకం 2040 రూపాయల మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ మరియు డిసిఓ రామానుజనాచార్యులు డిఆర్డిఓ వినోద్ జడ్పీటీసీ నాగం భూమయ్య,ఎంపీపీ జవ్వాజి రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ వర్దినేని



నాగేశ్వర్ రావు, వైస్ ఎంపిపి కిరణ్ రావు,ప్యాక్స్ చైర్మన్ లు దేవరజం, దాసరి గంగధర్, పార్టీ అధ్యక్షుడు గంగ ప్రసాద్ ప్యాక్స్ వైస్ చైర్మన్స్ మిట్టపెల్లి లక్ష్మీ గంగ రెడ్డి, శీలం మోహన్ రెడ్డి, సర్పంచులు గోపు శ్రీనివాస్, కొలకాని శేఖర్, పోతు సింధూజ, రాజా శేఖర్, పిడుగు లావణ్య తిరుపతి, జిల్లా రైతు సమితి సభ్యులు ఛీటి విద్యసాగర్ రావు, గుండారపు గంగధర్, రైతులు మహిళా సంఘ సభ్యులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఉపాధ్యాయుడే ఆదర్శం

● లయన్స్ గవర్నర్ కన్నా పరశురాములు

**హన్మకొండ నవంబర్ 02 (ప్రజామంటలు):** రేపటి సమాజం ఉన్నతి లో భాగస్వామి అయిన నేటి విద్యార్థికి ఉపాధ్యాయుడే ఆదర్శం అని లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. 320ఎఫ్ జిల్లా పరిదిలో లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం అమలు చేసే ప్రక్రియలో భాగంగా రెండు రోజులపాటు హన్మకొండలోని పాత్ ఫైండర్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా శిబిరం సమావర్తనోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లయన్స్ క్వెస్ట్ విభాగం జిల్లా ఛైర్పర్సన్ కె. ఇందిరాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్నా పరశురాములు మాట్లాడుతూ స్థితితో నిమిత్తం లేకుండా ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కంటే ఎక్కువ విశ్వసించేది నమ్మేది గురువునే కనుక ఉపాధ్యాయులు ఆదర్శంగా జీవించడం అనివార్యం అని అన్నారు. లయన్స్ క్వెస్ట్ విభాగం బోధకురాలు లయన్ కె. రేణుక ఎంపిక చేసిన, ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 30మంది టీచర్స్ కు శిక్షణ ఇచ్చారని వీరంతా తమ రోజువారీ దినచర్య సాంప్రదాయ విద్యతో పాటు లయన్స్ క్వెస్ట్ కు సంభందించిన నైతిక విలువలతోకుడిన అంశాలు అదనంగా బోదిస్తారని వివరించారు. తాము నేర్చుకున్న విషయాలపై స్పందించిన పలువురు ఉపాధ్యాయులు తమ అనుభవాలను అనుభూతులను వివరిస్తూ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం జిల్లాలో అమలు పరచుటలో తమ వంతు బాధ్యతగా పర్యవేక్షణ తో పాటు ప్రోత్సాహక బహుమతులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలలకు ఇస్తామని ఉప జిల్లా గవర్నర్లు ఎన్. వేంకటేశ్వర రావు, కుందూరు వెంకట్ రెడ్డి లు హామీ ఇచ్చారు. ఇంకా ఈ




కార్యక్రమంలో క్వెస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ సలహాదారు పూర్వ జిల్లా గవర్నర్ పోకల చందర్, జిల్లా క్యాబినేట్ కోశాధికారి ప్రభాకర్ రావు, గ్లోబల్ యాక్షన్ టీం సభ్యులు జిల్లా కోఆర్డినేటర్ లు డా. డి. అజిత్ కుమార్, పి. హరికిషన్ రెడ్డి, ఎన్. సుధాకర్ రెడ్డి, గవర్నర్ లైజన్ ఆఫీసర్ కృష్ణజీవన్ బజాజ్, రీజియన్ చైర్మన్ లు గోపాల్ రావు, రాంగోపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, జోన్ చైర్మన్ కే. సుభాష్, క్వెస్ట్ కార్యక్రమం అమలు బాధ్యతలు పంచుకునే క్లబ్ ల సారధులు పాల్గొన్నారు.

### ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో

## ఈఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి వినతి పత్రం

**అనంతపురం నవంబర్ 02 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హెచ్ ఎంఎస్ఎస్ టు ది ఈఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లాలో



హంద్రీనీవా కాలువ దాదాపు 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నదన్నారు. ఆ కాలువ నుండి నీళ్లు బంద్ చేసి దాదాపు 15 రోజులుగా వస్తుంది. పత్తి, మిరప, వేరుశనగ గల పంటలకు దాదాపు ఒక ఎకరానికి రూ. 30 వేలు ఖర్చు పెట్టి ఇప్పుడు నీళ్లు లేకపోతే అవి వాడిపోతున్నాయి. రైతుల నష్టపోకుండా రైతులను కాలువ నీళ్లు వదిలి వారిని ఆదుకోవాలి. వర్షపాతం ఎక్కువై నీటిని సముద్ర పాలు చేస్తున్నారు ఆ నీటిని ఇటు పంటలు పండించే రైతుల కోసం నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాము 15 రోజులు పైగా నీటిని వదలనందుకు నిరసన తెలియజేస్తున్నాము దేశానికి వెన్నెముక రైతన్న రైతుబిడ్డ రాజ్యమేలుతున్న కూడా తప్పని ఈ రైతుల కష్టాలను తీర్చాలని పంపింగ్ 6 నుంచి 7 ఏడ వరకు పంపింగ్ చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది కేవలం తూతూ మంతరంగా వదలైతే ప్రయోజనం లేదు. రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ , మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వన గొంది విజయలక్ష్మి, రాష్ట్ర సభ్యత్వ నమోదు ప్రముఖ పురంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రామాంజనేయులు, జిల్లా టీచర్ సెల్ అధ్యక్షుడు సూర్య ప్రభాకర్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, బిజెపి కార్యకర్త సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**హుజూరాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మున్సిపల్ 19వార్డు కౌన్సిలర్ గోస్కుల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా



బుధవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించిన హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ దంపతులు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తళ్ళపల్లి శ్రీనివాస్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఉమెన్స్ నేషనల్ మాస్టర్స్

# అథ్లెటిక్స్ పోస్టర్ ఆవిష్కరణ

### తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటండి

### జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు)

**జమ్మికుంట నవంబర్ 02 (ప్రజామంటల):** జమ్మికుంట డిగ్రీ కాలేజ్ మైదానంలో బుధవారం రోజున మహిళ క్రీడాకారునిలచే నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోస్టర్ విడుదల చేసిన జాతీయ క్రీడాకారుడు అంబాల ప్రభు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 4,5,6 తేదీలలో హైదరాబాదులోని



గచ్చిబౌలి స్టేడియంలో రెండవ ఉమెన్స్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబోతున్నారు. ఈ పోటీలలో పాల్గొనే 30 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల ఉమెన్స్ సుమారు 24 రాష్ట్రాల నుండి 2000 మంది క్రీడాకారునిలు పాల్గొననున్నారని, ఈ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో రన్నింగ్, వాకింగ్, జంపింగ్, త్రోయింగ్స్ ఉంటాయని జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం చాలా గర్వకారణమని రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం యొక్క సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. ఈ క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహతపడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ఆడే అవసరం లేకుండా నేరుగా జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా గొప్ప అవకాశాన్ని తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ వెసులుబాటు కల్పించారు. కావున రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళ క్రీడాకారిణీలు, క్రీడా అభిమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### సినీ సంగీత దర్శకుడు దేవి ప్రసాద్ పై సైబర్ క్రైమ్స్ లో ఫిర్యాదు

**హైదరాబాద్ నవంబర్ 02 (ప్రజా మంటలు)** : సినీ సంగీత దర్శకుడు దేవి ప్రసాద్ పై సైబర్ క్రైమ్స్ లో సినీ నటి కరాటే కల్యాణి, పలు హిందు సంఘాలు ఫిర్యాదు చేశాయి "ఓ పారి " అనే ఆల్బమ్ లో హరే రామ , హరే కృష్ణ మంత్రాన్ని ఐటెం సాంగ్ లో చిత్రీకరించారని, పవిత్రమైన హరే రామ హరే కృష మంత్రం పై అశ్లీల దుస్తువులు , నృత్యాలతో పాటను చిత్రీకరించిన దేవి ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన దేవి ప్రసాద్ హిందు సమాజానికి క్షమాపణ చెప్పి, వెంటనే ఆ పాటలోని మంత్రాన్ని తొలిగించాలని, లేని పక్షంలో దేవి ప్రసాద్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కరాటే కల్యాణి హెచ్చరించారు.



# కులుసుంపుర లో ఇద్దరు మహిళలు- ముగ్గురు చిన్నారులు అదృశ్యం.

**గోషామహల్ (హైదరాబాద్) నవంబర్ 02 (ప్రజా మంటలు)** : గోషామహల్ డివిజన్ లోని కులుసుంపుర లో ఇద్దరు మహిళలతో పాటు ముగ్గురు చిన్నారులు అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు. అశ్విని తన ఇద్దరు కుమారులు, ఆర్తి తన ఒక్క కూతురు తో మాయం అయినట్లు బందువులు తెలిపారు. స్థానికులు సదరు మహిళలు చిన్నారులు కారులో వెళ్ళినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ ఇద్దరు మహిళలు ఒకే బంగ్లాలో అద్దెకి ఉంటారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఫోన్లు చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు, తిరిగి ఇంతవరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. మిస్సయిన వారు వారంతట వారే వెళ్లారా లేక ఎవరైనా కిడ్నాప్ చేశారా అని బంధువులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, సి సి సెమరాలను పరిశీలిస్తున్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా: ముఖ్యమంత్రి ఆదేశాలు

### బాధిత కుటుంబాలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే రామచంద్రా రెడ్డి

**అనంతపురం నవంబర్ 02 (ప్రజా మంటలు)** : అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండలంలో విద్యుత్ తీగలు తెగి పడడంతో నలుగురు మృతి చెందడం మరియు ముగ్గురు తీవ్రంగా గాయపడి బళ్లారి ఆసుపత్రిలో చేరడం చాలా బాధాకరం,ఈ సంఘటన మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, వ ముఖ్యమంత్రి కూడా ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారాణి ఆయన తెలిపారు. మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని, తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.

## పోలీసుల ఎదుట బిజెపి కార్పొరేటర్ హాజరు


### ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ పై సైబర్ క్రైమ్స్ ఫిర్యాదు



**హైదరాబాద్ నవంబర్ 02 (ప్రజా మంటలు)** : మంత్రి కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు పై సీసీఎస్ సైబర్ క్రైమ్స్ లో సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పై కేసు నమోదు అయింది. ఈ నేపథ్యంలో పలువురు బిజెపి కార్పొరేటర్ లతో కలిసి ఆమె పోలీసుల ఎదుట హాజరై వివరణ ఇచ్చారు అనంతరం దేశ ప్రధాని , కేంద్ర మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ పై బిజెపి కార్పొరేటర్లు సీసీఎస్ సైబర్ క్రైమ్స్ లో ఫిర్యాదు చేశారు. బిజెపి కార్పొరేటర్ పై ఏ విధంగా అయితే హుటాహుటిన కేసు నమోదు చేశారో, అదే విధంగా కేసీఆర్ , కేటీఆర్ లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారు చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వీడియో ఫుటేజ్ ను పోలీసులకు అందజేసినట్లు కార్పొరేటర్లు తెలిపారు.

## భారతీయుడులో యువరాజ్‌సింగ్ తండ్రి

కమల్‌హాసన్ కథానాయకుడిగా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'భారతీయుడు-2' 1996లో ఈ ఇద్దరి కలయికలోనే వచ్చిన 'భారతీయుడు' చిత్రానికి కొనసాగింపుగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. 2020లో



వివిధ కారణాలతో ఆగిపోయిన ఈ సినిమా చిత్రీకరణ ఇటీవల చెన్నైలో తిరిగి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్ రాజ్ సింగ్ నటిస్తున్నారు. తాజాగా యోగ్ రాజ్ షూటింగ్ పాల్గొన్నారు. ఈ విషయాన్ని యోగ్‌రాజ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు మేకప్ వేసుకుంటున్న ఫొటోను షేర్ చేశారు. తనకు మేకప్ వేసిన మేకప్ మెన్‌కు థ్యాంక్స్ చెప్పారు. కమల్‌హాసన్ సైతం భారతీయుడు-2 సినిమాలో నటించేందుకు పంజాబ్ సింహం సిద్ధంగా ఉందంటూ పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.'భారతీయుడు-2' చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, సిద్ధార్థ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఫుల్ బాటిల్ ఫస్ట్ లుక్ విడుదల

ఓ వైపు హీరోగా చేస్తూనే.. మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ యంగ్ హీరో సత్యదేవ్. పాత్ర నచ్చితే క్యారెక్టర్ నిడివి ఎంత అని ఆలోచించకుండా నటించే అతికొద్ది మంది నటులలో ఈయన ఒకడు. ఇటీవలే ఈయన నెగెటీవ్ పాత్రలో నటించిన 'గాడ్‌ఫాదర్' రిలీజై మంచి విజయం సాధించింది. ఈ చిత్రంలో విలన్‌గా సత్యదేవ్ అద్భుతమైన నటనను కనబరిచాడు. ఇక దీపావళికి రిలీజైన 'రామ్‌సేతు'లోనూ కీలకపాత్రలో నటించి బాలీవుడ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాడు. సత్యదేవ్ ప్రస్తుతం మూడు సినిమాలను సెట్స్‌పైన ఉంచాడు. అందులో 'ఫుల్‌బాటిల్' ఒకటి. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో సత్యేదేవ్ మెర్క్యూరి సూరిగా కనిపించనున్నాడు. ఈయన లుక్ కూడా డిఫరెంట్‌గా ఉంది. ఎస్‌డీ కంపెనీ, శర్వంత్రమ్ క్రియేషన్స్ బ్యానర్‌లపై రామాంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇక సత్యదేవ్ నటించిన లేటెస్ట్ చిత్రం 'గుర్తుందా శీతాకాలం' రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. దీనితో పాటుగా కృష్ణమ్మ అనే యాక్షన్ సినిమా చేస్తున్నాడు.

# గాంధీలో మెరుగైన ఆరోగ్యశ్రీ సేవలపై స్పెషల్ ఫోకస్

- ఆరోగ్యశ్రీ సేవలపై సమీక్ష సమావేశం
- కో ఆర్డినేటర్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావుకు అభినందనలు
- మరో ఏడాది పాటు కో ఆర్డినేటర్ బాధ్యతల పొడగింపు

**సికింద్రాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు)**: గాంధీ ఆస్పత్రి రోగులకు మరింత మెరుగైన ఆరోగ్యశ్రీ సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు సూపరింటెండెంట్ రాజారావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. రాజేశ్వర్ రావులు తెలిపారు. ఆస్పత్రి సెమినార్ హాలులో బుధవారం జరిగిన ఆరోగ్యశ్రీ సమీక్ష సమావేశంలో పలు అంశాలపై చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ, అయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ప్రతినెల దాదాపు ఐదు వేల మందికి వివిధ రకాల ఆపరేషన్లు గాంధీఆస్పత్రిలో ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ విభాగాన్ని మరింత పటిష్టపర్చేందుకు కృషి చేస్తున్నామని, పరిపాలన సౌలభ్యం కోసం ఆరోగ్యశ్రీ విభాగాన్ని మూడవ అంతస్థుకు తరలించి, డిప్యూటీ సూపరింటెండెంట్, ఈఎన్‌టీ విభాగాధిపతి ప్రొఫెసర్ శోభన్‌బాబును సెకెండ్ కోఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిపారు. తెల్లరేషన్, ఆరోగ్యశ్రీ కార్డులు ఆయుష్మాన్ భారత్‌లో పేరు నమోదైన వారికి ఉచితంగా సర్జరీలు నిర్వహించి,ప్రత్యేక వైద్యసేవలు అందిస్తున్నామని, ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా నిపుణులైన వైద్యులు, సిబ్బందితో పాటు అత్యాధునిక వైద్య యంత్రాలు గాంధీ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు.

**కో-ఆర్డినేటర్ ప్రొ.ఎస్.రాజేశ్వర రావు పనితీరు బేష్:** ప్రస్థుత కో ఆర్డినేటర్ ప్రొ. ఎస్.రాజేశ్వరరావు పనితీరును సమావేశంలో వైద్యులు అభినందించారు. ఎంతో ఓపికతో, సక్సెస్ ఫుల్ గా ఆరోగ్యశ్రీ డిపార్ట్ మెంట్ ను నిర్వహిస్తున్న ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావును మరో ఏడాది పాటు అదే పదవిలో కొనసాగేలా తీర్మానించారు. ఆయా విభాగాధిపతులు, వైద్యుల



సందేహాలను నివృత్తి చేసి, పలు సూచనలు, సలహాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, మైక్రోబయాలజీ హెచ్ఓడీ ప్రొ.ఎస్. రాజేశ్వర్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శోభన్‌బాబు, ఆర్ఎంఓ %--%1 జయకృష్ణ లతోపాటు పలు విభాగాలకు చెందిన వైద్యులు, ఆస్పత్రి పాలన యంత్రాంగ అధికారులు, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖని సీనియర్ జర్నలిస్టు పిట్టల రాజేందర్ మృతి



**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు)**: గోదావరిఖని రామగుండం ప్రాంతంకు చెందిన సీనియర్ మోస్ట్ పాత్రికేయుడు మరియు ఉపాధ్యాయుడు పిట్టల రాజేందర్ అనారోగ్యంతో నవంబర్ 2 న మరణించారు. రాజేందర్ గోదావరిఖని రామగుండం ఏరియా ప్రాంతంలో ఈనాడు, వార్త మరియు ఇతర దినపత్రికలలో పనిచేశారు. ఆయన స్వగ్రామం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వీణవంక మండల కేంద్రం. ఆయన మరణ వార్త తెలుసుకున్న గోదావరిఖని ప్రాంత పాత్రికేయులు ఇతర మిత్రులు నవంబర్ 2న ఆయన అంత్యక్రియలకు తరలివచ్చారు. కాగా సీనియర్ పాత్రికేయుడు రాజేందర్ తన జీవితకాలమంతా జర్నలిస్టుల సంక్షేమం కోసం జర్నలిస్టుల ఐక్యత కోసం పనిచేశారని గోదావరిఖని ప్రెస్ క్లబ్ కొనియాడింది. రామగుండం గోదావరిఖని ఓల్డ్ వెల్ ప్రాంతంలో ఎందరో జర్నలిస్టులకు ఆయన జర్నలిజం పాఠాలు నేర్పారని గోదావరిఖని ప్రెస్ క్లబ్ పేర్కొంది ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని గోదావరిఖని ప్రెస్ క్లబ్ జరిపింది అసలు నయనాలతో రాజేందర్ సార్ కు నివాళులు అర్పించింది. కాగా మరణించిన సీనియర్ జర్నలిస్టు రాజేందర్ తమ్ముడు పిట్టల రవీందర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజా సంఘాల జేఏసీ ఉప నాయకుడిగా పని చేశారు. రాజేందర్ మరణం పట్ల టిఆర్ఎస్ నాయకుడు దేవీ లక్ష్మీనరసయ్య ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అలాగే ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక పాత్రికేయ బృందం రాజేందర్ కు మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనకు ఆత్మ శాంతి కలగాలని దేవుని వేడుకున్నారు. రాజేందర్ సారు ఉపాధ్యాయుడుగా పని చేసిన వారం ప్రజలు గోదావరిఖని కరీంనగర్లో సీనియర్ పాత్రికేయులుగా పని చేసిన నిజాముద్దీన్ తదితరులు రాజేందర్ మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ఆయన పట్ల తమకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. రాజేందర్ సార్ మృతి పట్ల బుగ్గారం ప్రెస్ క్లబ్ తీవ్ర సంతాపం ప్రకటించింది.

## చొప్పదండి మండలంలో దయనీయం కొనుగోలు కేంద్రాల ప్రారంభం


**చొప్పదండి నవంబర్ 02 (ప్రజా మంటలు)** : మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వెదురుగట్ట , చాకుంట మరియు గుమ్లాపూర్ గ్రామపంచాయతీలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలక రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రజలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా లేక ఐకెపిల ద్వారా మాత్రమే వరి ధాన్యాన్ని అమ్మాలని ప్రజలను కోరారు . రోడ్ల వెంట ధాన్యాలను పోయావద్దని దాని ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని , ప్రభుత్వం ఇస్తున్న వరి కల్లాలను కట్టించుకునే సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమానికి ప్యాక్స్ వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం ,వెదురు గట్ట సర్పంచ్ శ్రీమతి సుచరితా దేవి,చాకుంట సర్పంచ్ పెద్ది శంకర్,గుమ్లాపూర్ సర్పంచ్ శ్రీమతి అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీటీసీలు శ్రీమతి గోపు మంగమ్మ,శ్రీమతి పెంచాలా రమ్య, బత్తుల లక్ష్మీనారాయణ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



వేల్మ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గుడిపాటి వెంకటరమణారెడ్డి,జిల్లా రైతు సమన్వయ సభ్యులు మచ్చ రమేష్, ప్యాక్స్ సెక్రటరీ తిరుపతి రెడ్డి గారు, చాకుంట ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

## తపస జిల్లా శాఖను అభినందించిన జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్ రెడ్డి

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజా మంటలు)** : తపస్ ఉపాధ్యాయ సంఘం నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా శాఖను జిల్లా విద్యాధికారి బి. జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యాభివృద్ధికి సహకారాలు అందించాలని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాద్ రావులు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి సహకరించాలని విద్యాధికారిని కోరారు. ఉపాధ్యాయ విద్యార్థుల సంక్షేమానికి పాటుపడతామని ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు నరేందర్ రావు రాష్ట్ర నాయకులు వోడనాల రాజశేఖర్ గడ్డం మైపాల్ రెడ్డి ఎలిగేటి రాజేంద్రప్రసాద్ రొట్టె శ్రీనివాస్ మహిళా కన్వీనర్ కో కన్వీనర్లు ఎం.నీలిమ ఎం. శ్రావణి తదితర జిల్లా కార్యవర్గ



సభ్యులు.. ఉపాధ్యాయులు.. వందమంది పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా వాహన చలంలు చెల్లింపు

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజా మంటలు)** : పట్టణము లోని తారకరామ నగర్ కు చెందిన వనం స్వామి తన ద్విచక్ర వాహనం పైన ఉన్న 46 పెండింగ్ చాలన్ను స్వకనందంగా పోలీసు స్టేషన్ కు వచ్చి చెల్లించాడు. ఈ చాలన ల మొత్తం 15305/- ని స్వచ్ఛందంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాము కి చెల్లించారు, మీ వాహనాల పై పెండింగ్ చల్లాన్స్ ఉన్నవారు స్వచందంగా వచ్చి తమ పెడ్డింగ్ చళ్లన్స్ ను మీసేవ ద్వారా చెల్లించుకొగలరని ట్రాఫిక్ ఎస్సై రాము తెలిపారు.స్వామి నిబద్ధతను, నిజాయితిని మెచ్చుకొనటున్నారు.



### షారూఖ్‌కు బర్త్‌డే

## విషెస్ చెప్పిన అభిమానులు

### షారూఖ్ పఠాన్ కోసం ఎదురుచూపు

ఈ రోజుతో షారుఖ్ 57వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. అయితే ఆయన బర్త్ డే రోజున ప్రతి ఏడాది రోజున ఆయన ఇంటి ముందు ఫ్యాన్స్ చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఎప్పటిలాగే ఈ సారీ... షారుఖ్ కు విషెస్



చెప్పేందుకు ఆయన నివాసం ముందు తెల్లవారుజాము నుంచే భారీ స్థాయిలో అభిమానులు చేరుకున్నారు. వారి అభిమానాన్ని, ఆప్యాయతల్ని కళ్లారా చూసేందుకు ఆయన తన బంగ్లా పైకి ఎక్కి ఫ్యాన్స్ ను పలకరించాడు. చేయి ఊపుతూ అభిమానుల్ని ఆనందపరిచాడు. ఆయనతో పాటు వెంట షారుఖ్ 9ఏళ్ల కుమారుడు అభిరామ్ కూడా ఉన్నాడు. బాల్కనీలో నిలబడి ఫ్యాన్స్ కు హాయ్ చెప్పే వీడియో సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ గా మారింది. అంతే కాకుండా ఓ సిగ్నేచర్ ఫోజ్ తో షారుఖ్ అభిమానులను ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే బాల్కలో నిలబడే ఫ్యాన్స్‌తో సెల్ఫీ దిగాడు. ఇకపోతే బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ సినిమా వచ్చి నాలుగేళ్ళు దాటింది. 'జీరో' తర్వాత ఇప్పటివరకు ఈయన నుండి మరో సినిమా రాలేదు. షారుఖ్ అభిమానులు ఆయన సినిమా కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం షారుఖ్ నాలుగేళ్ళ గ్యాప్‌ను పూర్తి చేసేందుకు మూడు సినిమాలను సెట్స్‌పైన ఉంచాడు. అందులో 'పఠాన్' ఒకటి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే చిత్రబృందం రిలీజ్ చేసిన పోస్టర్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నారు. బుధవారం షారుఖ్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ టీజర్ రిలీజైంది. సీక్రెట్ మిషన్‌లో పట్టుపడిన షారుఖ్‌ను టెర్రరిస్టులు మూడేళ్లు టార్చర్ చేస్తారు. మూడేళ్ళుగా ఆయన గురించి ఎలాంటి కబురు ఉండదు. చివరికి షారుఖ్ చనిపోయుంటాడని ఇండియన్ ఇంటెలిజెన్స్ భావిస్తుంది. అలాంటి సమయంలో పఠాన్ బ్రతికే ఉన్నాడు అని తెలుస్తుంది. అసలు పఠాన్ మూడేళ్లు ఎక్కడ ఉన్నాడు. టెర్రరిస్ట్‌ల నుండి ఎలా తప్పించుకున్నాడు. టెర్రరిస్ట్‌లను షారుఖ్ ఎలా అంతమొందించాడు అనే కాన్సెప్ట్‌తో సినిమా తెరకెక్కినట్లు టీజర్ చూస్తే తెలుస్తుంది. టీజర్ మొత్తం హై యాక్షన్ సీక్వెన్స్‌తో గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. దీపికా, జాన్ అబ్రహం ÷ట్స్ ఆసక్తిని కలగజేస్తున్నాయి. టీజర్‌తోనే సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ అయ్యాయి. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా యష్‌రాజ్ ఫిలింస్ సంస్థలో 50వ సినిమా కావడం విశేషం. షారుఖ్‌కు జోడీగా దీపికా పదుకొనే ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుంది. జాన్ అబ్రహం కీలకపాత్ర పోషిస్తున్నాడు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం జనవరి 25న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది.

## 11న మళ్లీ రిలీజ్ అవుతున్న ప్రభాస్ వర్షం

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, త్రిష నటించిన బ్లాక్ బస్టర్ లవ్ ఎంటర్ టైనర్ వర్షం మరోసారి సినీ అభిమానుల్ని ఆకట్టుకోనుంది. తెలుగు రాష్ట్రాల్లో నవంబర్ 11న హెచ్ డీ క్వాలిటీతో 4కే టెక్నాలజీలో విడుదల కానుంది. అంతకుముందు అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 22నే వర్షం సినిమాను మరోసారి థియేటర్లలో రిలీజ్ చేయాలని నిర్వాహకులు భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ తేదీలో మార్పు



చేస్తూ నవంబర్ 11గా డిసైడ్ చేశారు. అయితే ఈ సినిమాను ఆ రోజే రిలీజే చేయడానికి ఓ గట్టి కారణమే ఉన్నట్టు తెలుస్తోంది. అదేంటంటే.. ప్రభాస్ సినీ ఇండస్ట్రీలోకి వచ్చి ఆ రోజుతో 20ఏళ్లు పూర్తవుతుంది. ఆ రోజ్ డార్లింగ్ ఫస్ట్ ఫిల్మ్ ఈశ్వర్ సినిమా రిలీజ్ అయ్యింది. అందువల్లే ఈ డేట్ ను ఫిక్స్ చేసినట్టు సినీ వర్గాల ప్రచారం. ప్రభాస్ కెరీర్ లోనే కల్ట్ క్లాసిక్ గా నిలిచిన వర్షం రిరిలీజ్ కానుండడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శోభన్ దర్శకత్వంలో మ్యూజిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ ఫిల్మ్ తోనే మన డార్లింగ్ ప్రభాస్ మాస్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడనడంలో ఏ మాత్రం సందేహం లేదు. దాదాపు ఆరు కోట్ల వ్యయంతో రూపొందిన ఈ సినిమా ప్రభాస్ కే కాదు.. విలన్ రోల్ చేసిన గోపి చంద్ కూ మరిన్ని అవకాశాల్ని తెచ్చిపెట్టాయి. అంతేకాదు మూడింతల లాభాన్నీ తెచ్చిపెట్టాయి. అయితే ఇదే తరహాలో ఆయన నటించిన కొన్ని సినిమాలో మళ్లీ థియేటర్లో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఆ విషయంపై త్వరలోనే క్లారిటీ రానుంది.

## 7న మరోమారు విడుదలవుతున్న నువ్వేనువ్వే

మాటల మాంత్రికుడిగా పేరుగాంచిన త్రివిక్రమ్ శ్రీనివాస్ సృష్టించిన ఎమోషనల్ అండ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన మూవీ నువ్వే నువ్వే మరోసారి థియేటర్లలో సందడి చేయనుంది. నవంబర్ 7న త్రివిక్రమ్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాను మళ్లీ విడుదల చేయనున్నామని చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. ఇంకో చెప్పుకోదదగిన విషయం ఏమిటంటే ఈ చిత్రం రిలీజై అక్టోబర్ 10వ తేదీ నాటికి సరిగ్గా 20ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో నవంబర్ 4 నుంచి 7వరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల కానుందని మూవీ యూనిట్ ఇటీవలే ప్రకటించింది. ఈ మధ్యే 20ఏళ్ల కిందటి విజయాన్ని మరోసారి గుర్తు చేసుకుంటూ మేకర్స్ ఓ స్పెషల్ ఈవెంట్ ను కూడా అరెంజ్ చేశారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com